www.quicktodaynews.com

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 145 | గురువారం, ఫిబ్రవరి 15 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## రణరంగమైన రైతుల

# 'ఢిల్లీ చలో'

**న్యూఢిల్లీ (క్విక్ టుడే) :**
తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు చేపట్టిన 'ఢిల్లీ చలో' రణరంగమైంది. రైతులు. పోలీసుల మధ్య పలు చోట్ల తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పం జాబ్, హరియాణాల నుంచి ఢిల్లీకి బయలు దేరిన రైతులు ఎన్ని అడ్డంకులెదురైనా లెక్కచే యడం లేదు. ఎలాగైనా ఢిల్లీ చేరుకుని ఆం దోళన కొనసాగించాలని తీవ్రంగా ప్రయత్ని స్తున్నారు. మరోవైపు రైతులను అడ్డుకునేందుకు పోలీసులూ అంతే స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. ఒక రోజు ముందుగానే జాతీయ రహదారులపై బారికేడ్లు, అడ్డుగోడలు నిర్మించిన వారు మంగళవారం పంజాబ్, హరియాణాల్లో రైతులను ఎక్కడికక్కడ నిరోధిస్తున్నారు. అయితే బారికేడ్లను ధ్వంసం చేసుకుని మరీ రైతులు ముందుకు సాగుతున్నారు. దీంతో పోలీసులు బాష్ప వాయుగోళాలను, రబ్బర్ బులెట్లను, జల ఫిరంగులను ప్రయోగించారు. డ్రోన్లనూ విని యోగించారు. ఈ ఘటనల్లో పలువురు పోలీ సులు, రైతులు గాయపడ్డారు. ఇక దిల్లీలో పోలీసుల ఆంక్షలతో జనం నరకం చవి చూశా రు. పలు రహదారుల్లో ట్రాఫిక్‌ను మళ్లించ డంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. పలు మెట్రో స్టేషన్ల గేట్లను అధికారులు మూసి వేశా రు. ఇటు కేంద్ర ప్రభుత్వం..

మిగతా 3లో...





# మరో పదేళ్లు నేనే సీఎం

- ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యమే
- నిరుద్యోగులు ఆందోళన పడొద్దు
- సమస్యను పరిష్కరిస్తాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేత



**హైదరాబాద్ (క్విక్ టుడే) :** పదేళ్లు అధికారంలో ఉంటా.. ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యమే.. కేసీఆర్ అధికారంలోకి మళ్లీ వస్తాం అంటున్నారు.. నేను ఇక్కడే ఉంటా.. ఎలా వస్తారో చూస్తా.. అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బుధవారం 15,750 మంది అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేశారు. ప్రక్రియ పూర్తైన అభ్యర్థుల నియామకాలకు హైకోర్టు ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సీఎంగా మరో పదేళ్లు ఉంటానంటూ పేర్కొన్నారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తామంటున్నారని.. అసెంబ్లీకి రాని వారికి అధికారం ఎందుకంటూ వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రావడానికి కేసీఆర్ కి ధైర్యం లేదని.. కానీ నల్గొండ పోయి మాట్లాడుతున్నారంటూ కౌంటర్ ఇచ్చారు.. పాలిచ్చే బర్రెని

మిగతా 3లో...

## తెలంగాణలో భారీగా

# డీఎస్పీల బదిలీ

**హైదరాబాద్ (క్విక్ టుడే) :** తెలంగాణలో ఉద్యోగుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా పోలీసుశాఖలో భారీగా బదిలీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న డీఎస్పీలను, ఏసీపీలను బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులను బదిలీ చేసినట్లు తెలుస్తున్నది. గతమూడేళ్లుగా ఒకే చోట పని చేస్తున్న, సొంత జిల్లాల్లో పని చేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ డిసెంబర్‌లో ఆదేశించిన విషయం తెలిసిందే. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులకు స్థాన చలనం కల్పిస్తున్నది.

## తెలంగాణలో కొనసాగుతున్న బదిలీల పర్వం

# మరో 74 మంది మున్సిపల్ కమిషనర్‌లు బదిలీ




**హైదరాబాద్ (క్విక్ టుడే) :**తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ముందు మున్సిపల్ కమిషనర్‌ల బదిలీల పర్వం కొనసాగుతున్నాయి. మంగళవారం 40 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ వెంటనే బుధవారం మరో 74 మందిని ప్రభుత్వం బదితీ చేస్తు ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్ర పురుపాలక శాఖ.. కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ బదిలీలు చేపట్టింది. ప్రభుత్వం తెలంగాణ పంచాయతీరాజ్ శాఖలో

మిగతా 3లో...

## అబుదాబీలో తొలిహిందూ

# దేవాలయం

### ప్రారంభించిన ప్రధాని మోదీ



**అబుదాబీ,ఫిబ్రవరి14 :**
భారత ప్రధాని నరేంద్ర మోదీ అబు దాబీలో పర్యటిస్తున్నారు. అక్కడి బోచాసన్‌వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ సొసైటీ నిర్మి ంచిన సువిశాలమైన తొలి హిందూ దేవాలయం ప్రతిష్ఠాపన కార్యక్రమ ంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ అబుదాబీలో తొలి దేవాల యాన్ని ప్రారంభించారు. ఈ దేవాల

మిగతా 3లో...

## చేతకాకుంటే

# రాజీనామా చేయ్ రేవంత్

### సీఎంగా ప్రమాణం చేసి చూపిస్తా - హరీశ్‌రావు




**హైదరాబాద్ (క్విక్ టుడే) :** తెలంగాణ రైతులకు నష్టం కలగకుండా ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు చేపట్టి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నీళ్లు ఎత్తిపోసేందుకు అవకాశం ఉన్నా కూడా ఆ చర్యలు చేపట్టడం లేదు. వాళ్లకు చేతకాకపోతే రేవంత్‌ను రాజీనామా చేయమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తానని హరీశ్‌రావు చెప్పారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో 94 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండితే.. మా హయాంలో మూడు కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండినయ్.. మ్యాజిక్ చేస్తేనో, మంత్రమేస్తనో పండుతాయా..? మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట ఎందుకు పండింది. మా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చింది కనుక దాని మీద బురద జల్లాలి. ఏదో ఒక రకంగా మాకు చెడ్డ పేరు తెచ్చి, ప్రజల్లో అనుమానాలు కలిగించే విధంగా దుష్ప్రచారానికి వాళ్లు పాల్పడుతున్నారు. కానీ నిజం నిలకడ మీద తెలుస్తది. మేం రిజర్వాయర్లు నింపి పెట్టినం కనుక యాసంగికి నీళ్లు పోతున్నాయి ఇబ్బంది లేదు. వచ్చే యాసంగికి నీళ్లు రాలేదు అనుకో. కేసీఆర్ ఉన్నంగ

మిగతా 3లో...

## టీఎస్ఆర్టీసీ

# సరికొత్త చరిత్ర

### ఒక్కరోజే బస్సుల్లో 65లక్షల మంది ప్రయాణం



**హైదరాబాద్(క్విక్ టుడే) :** టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒక్క సోమవారం రోజే బస్సుల్లో 65 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంతో సరికొత్త చరిత్ర సృష్టించింది. సంస్థ హిస్టరీలోనే అత్యధికంగా 106.02 శాతం ఆక్యుపెన్సీ రేషియో నమోదైంది. రెండు నెలల క్రితం రేవంత్ సర్కార్ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి ప్రారంభించింది. ఈ పథకం ఇప్పటికే గ్రాండ్ సక్సెస్ అయింది. ఎక్కువగా

మిగతా 3లో...

# ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఆరోసారి ఈడీ సమన్లు

వివరాలు 3లో

## మాతృభాషను

# రక్షించుకోవాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి



వివరాలు 3లో

### కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్

# జయప్రదం చేయండి

## పెదగడియారం వరకు బైక్ ర్యాలీ

**నల్లగొండ ఫిబ్రవరి 14 (క్విక్ టుడే) :**

కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగు కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం ,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ లు పిలుపునిచ్చారు. బుధవారం జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు 16 సమ్మెను జయప్రదం చేయాలని పెదగడియారం నుండి పాతబస్తీ, అంబేద్కర్ విగ్రహం ,ప్రకాశం బజార్, మైసయ్య సర్కిల్, బస్టాండ్, రామగిరి మీదుగా పెదగడియారం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. భారతదేశం వెలిగిపోతుంది, అచ్చేదిన్ ఆగయా విశ్వ గురువు ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమీ ఒరగలేదు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 200 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అది నీటి మూటగానే మిగిలిపోయిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ల పరం



చేస్తుందని, వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలలో 100% వాటాలను తెగ నమ్ముతున్నది. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నది. అనేక త్యాగాల తో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని అన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని ,సమ్మె హక్కును కాలరాస్తుందని, పీఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన సూచనలను పాటించే పరిస్థితిలో లేదని ,నూతనంగా 12 గంటలు పని విధానం తీసుకురావడానికి కుట్ర చేస్తుందని అన్నారు. ఫిబ్రవరి 16 సమ్మె సందర్భంగా పెద్దగడియారం సెంటర్లో జరుగు మహాధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యూసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ మోహినుద్దీన్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి దొనకొండ వెంకటేశ్వర్లు, బి ఆర్ టి యు జిల్లా సీనియర్ నాయకులు ఆర్ ఆచారి, వివిధ కార్మిక సంఘాల నాయకులు సుంకిశాల వెంకన్న అవుట రవీందర్, అన్నిమల్ల వెంకటేశం ,పాణ్యం వెంకట్రావు, అద్దంకి నరసింహ , సలివోజు సైదాచారి ,ఆవురేశు మారయ్య, షంబిరెడ్డి, లెనిన్, పొతేపాక సహదేవులు ,లొడంగి ఉపేందర్ లతీఫ్ కార్డింగ్ రవి నాగరాజు, శోభన్ బాబు, రావుల రవికుమార్, శ్రీనివాస్, యం భిక్షం, పాల్గొన్నారు.

### బహిరంగ సభలో కేసీఆర్

# శుద్ధ అబద్ధాలు

## -నల్లగొండ జిల్లాకు పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు
## -సిపిఐ జార్జి కమిటీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి14.(క్విక్ టుడే)**

గత పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి ఉండి నల్లగొండ జిల్లా ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకుండా నల్గొండ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన కేసీఆర్ నిన్న జరిగిన బహిరంగ సభలో శుద్ధ అబద్ధాలు చెప్పాడని సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు పలా వెంకటరెడ్డి. అన్నారు.బుధవారం రోజున సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగినది.ఈ సమావేశంలో పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ. తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు కరువు కాటకాలతో ఉన్న నల్గొండ జిల్లాకు పెండింగ్ ప్రాజెక్టుల కోసం దశాబ్దాల తరబడి ఉమ్మడి రాష్ట్రంలో పోరాటాలు జరిగినాయి ఆ సందర్భంగా ఎస్ఎల్బీసీ బ్రాహ్మణ వెల్లేముల ఉదయ సముద్రం నక్కలగండి ప్రాజెక్టు శంకుస్థాపన ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలోనే జరిగినాయి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఎస్ఎల్ బీసీ పక్కన పెట్టి కనీసం ఒక్క కిలోమీటర్స్ కూడా ఈ ప్రభుత్వము పూర్తి చేయలేదు. 2015లో శంకుస్థాపన చేసిన చర్లగూడెం రిజర్వాయర్ కనీసం భూ నిర్వాసితులకు కూడా పూర్తి నష్టపరిహారం ఇవ్వలేదు డిండి ఎత్తిపోతల పథకానికి ఎక్కడి నుండి నీరు తీసుకోవాలో కనీసం డి పి ఆర్ కూడా ఈ ప్రభుత్వము రూపొందించలేదు. నల్లగొండ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగినది ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టానని ఊపగాంప్పుడు ఉపన్యాసాలు




తప్ప ఈ పది సంవత్సరాల కాలంలో నల్గొండ జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేకపోయారు డిండి ఎత్తిపోతల పథకాన్ని అస్పష్టంగా తయారుచేసి సంవత్సరాలు తరబడి సాగు తాగునీరు ఇవ్వకుండా మునుగోడు దేవరకొండ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగినది ఇవాళ మళ్లీ వచ్చి కేసీఆర్ నిన్న జరిగిన బహిరంగ సభలో శుద్ధ అబద్ధాలు మాట్లాడని తీవ్రంగా ఖండించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్రాల్లో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తూ దేశాన్ని కార్పొరేట్ వర్గాలకు అప్పజెప్తూ ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ చెయ్యడాన్ని నిరసిస్తూ ఈనెల 16న జరుగు గ్రామీణ భారత్ బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఢిల్లీలో రైతులపై జరుగుతున్న దాడులను,అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పలా నరసింహారెడ్డి ఉజ్జిని యాదగిరి రావు పిదేవేందర్ రెడ్డి లోడంగి శ్రావణ్ కుమార్ బి వెంకటరమణ,పబ్బు విరస్వామి,ఆర్ అంజచారి,బంటు వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య, గురిజ రామచంద్రం, టి వెంకటేశ్వర్లు, గిరి రమ,లిలు పాల్గొన్నారు.

### శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా వసంత పంచమి

# అక్షరాభ్యాస వేడుకలు

## చదువుతోపాటు సంస్కారాలు నేర్పించే ఏకైక విద్యాసంస్థ శ్రీ సరస్వతి శిశు మందిర్ - ఎంఈఓ అరుంధతి

**నల్లగొండ ఫిబ్రవరి 14 (క్విక్ టుడే )**

నల్లగొండ పట్టణం రవీంద్ర నగర్ చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతంలో ఉన్నశ్రీ సరస్వతి శిశు మందిర్ లో సరస్వతి పూజ మరియు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ అరుంధతి, ఉమ్మడి జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రచార సత్యం జి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఓ పిల్లవాడు ఏ విధంగా పెరగాలి, ఇప్పుడు ఉన్న సమాజంలో ప్రతి చిన్న పిల్లవాడు సెల్ ఫోన్ కి అలవాటు పడుతున్నాడు, ఆ విధంగా కాకుండా సరస్వతి శిశు మందిర్ లో అన్ని స్కూళ్లతో పాటు ఇంగ్లీష్ మీడియం విద్య ప్రత్యేకంగా శిశు మందిర్ లో నైతిక విలువతో కూడిన సదాచారం అనే ఒక సబ్జెక్టు, విద్యాబుద్ధులతోపాటు చిన్ననాటి నుండే విద్యార్థులకు విలువలు, ఆధ్యాత్మికత, యోగ, ఓపిక, ఓ పిల్లవాడు ఏ విధంగా పెరగాలి మంచి విలువలతో కూడినటువంటి విద్యను అందిస్తున్నటువంటి శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో విద్యార్థులను చేర్పించి వాళ్ల ఉన్నతకి తోడ్పడాలని తల్లిదండ్రులను మండల విద్యాశాఖ అధికారి అరుంధతి కోరారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్ సత్యం జి మాట్లాడుతూ నల్గొండ నగరంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ లో వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, బుధవారం శిశు వులకి అక్షరాభ్యాసం చేయించడం వల్ల చిన్నారులలో షోడశ సంస్కారాలు వస్తాయని చెప్పి మన యొక్క విశ్వాసం కాబట్టి అక్షరాభ్యాసం చేసుకున్నటువంటి శిష్యులు వాళ్ల యొక్క జ్ఞానాన్ని,వ్యక్తిత్వ వికాసం దిశగా కుటుంబాన్ని చక్కటి పద్ధతిలో తీసుకువెళ్లి దిశగా, అదేవిధంగా ఈ దేశాన్ని సమున్నత స్థానానికి తీసుకువెళ్లే దిశగా అనేక ఆశీస్సులు ఈ శిశుమందిరంలో దొరుకుతాయని, ఈ దేశానికి మంచి చేకూరాలని కోరారు. పాఠశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ ఈరోజు దాదాపు 150 మంది పైన చిన్నారులు




అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు మాతాజీ కట్టా అనిత రెడ్డి, కోశాధికారి పల్లెర్ల యాదగిరి, ప్రబంధకారిని అధ్యక్షులు మేడం ప్రభాకర్, కార్యదర్శి తిరందాస్ లక్ష్మీనారాయణ, ఎడ్ల తిరుమలేష్,



బోధన సిబ్బంది, సమితి అధ్యక్షులు దోసపాటి శ్రీనివాస్, కార్యదర్శి చిలుకూరి పరమాత్మ, తోగోటి రమేష్ చారి, గోవింద్ సుధాకర్, మిట్టపల్లి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు..

### సెట్విన్ సెంటర్ లో పరీక్షలను

# పరిశీలించిన ఇంచార్జి వనజ



**పీర్జాదిగూడ,క్విక్ టుడే :**తెలంగాణ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్ లో వివిధ వృత్తి, విద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలు, వ్రాయు విధానాన్ని సెట్విన్ ఇంచార్జ వనజ పరిశీలించారు.

సెట్విన్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటిషియన్, ఫ్యాషన్ డిసైనింగ్,ఏసీ, ఫ్రిడ్జ్, మొబైల్ రిపేరింగ్, మగ్గం వర్క్స్, జ్యూట్, పేపర్ బ్యాగ్ మొదలైన కోర్సులలో శిక్షణ పొందిన నగరంలోని వివిధ కేంద్రాలలో శిక్షణ పొందిన సుమారు 250 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఇక్కడ సెంటర్ లో పరీక్షలు రాస్తున్నారని వనజ తెలిపారు. 3 రోజుల పాటు జరిగే ఈ పరీక్షల నిర్వహణకు విద్యార్థులకు అవసమైన మౌళిక వసతులు కల్పించామని, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.వచ్చే వారం నుండి కొత్త బ్యాచ్ లకు శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని నగరంలోని నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు ఆసక్తి కలిగిన వారు వృత్తివిద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొంది తాము ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోచించాలన్నారు.



# గుండాల ఎంపీడీవో గా ఏ దేవుక

**గుండాల,క్విక్ టుడే :**

గుండాల మండల అభివృద్ధి అధికారిగా ఏ దేవిక బుధవారం బాధ్యత లు స్వీకరించారు ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాస్ బదిలీపై జనగాం కు వెళ్లారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# జన్వాడ బాధితుల పక్షాన నిలిచిన బీఎస్పీ చీఫ్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టును కండిస్తున్నాం

## ఇటికాల అంబేడ్కర్ అధ్యక్షులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

**మేడ్చల్ మల్కాజిగిరి :** జన్వాడ బాధితులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం నిందితులను కాపాడే విధంగా వ్యవహరించడం సిగ్గు చేటు..నిన్న చేవెళ్ల నియోజకవర్గం లోని జన్వాడ గ్రామంలో క్రిష్టియన్ మైనారిటీ దళితులపై గుండాలు దాడి చేస్తే బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ గారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అక్రమ అరెస్టు ను తీవ్రంగా ఖండిస్తున్నాం.జన్వాడ క్రిష్టియన్ సోదరులపై దాడికి నిరసనగా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని,మైనార్టీ దళితులపైన గుండాలు దాడి చేసిన వారిని ఇప్పటివరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయకుండా చోద్యం చూస్తున్న పోలీసుల తీరు సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉంది.తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేసి జైలుకు



పంపాలి.బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా పెద్ద ఎత్తున రాస్తారోకోలు ఆందోళనలు చేస్తా ఇప్పటికైన రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి తక్షణమే విచారణ జరిపించి నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్రంలో మత మైనారిటీలకు రోజు రోజుకు రక్షణ లేకుండ పోతుంది.ఈ విధమనటువంటి దాడులు ఆగాలంటే రాజ్యాధికారమొక్కటే మార్గమని మత మైనారిటీల ప్రజలు చైతన్యం కావలని.

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ అగ్ర వర్ణ పార్టీలకు రాజకీయ సమాధి చేయాలి,అప్పుడే ఇలాంటి దాడుల అగుతాయి.

# వారిని తొలగించకుంటే ట్రస్ట్ బోర్డు సభ్యుల ప్రమాణస్వీకారాన్ని అడ్డుకుంటాం

**ములుగు :** మేడారం ట్రస్ట్ బోర్డు ఆదివాసేతరులను తొల గించాలని, లేకుంటే ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటామని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బగట్ల సుమన్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. మేడారం మహా జాతర ట్రస్ట్ బోర్డును ఆదివాసీలతో ఏర్పాటు చేయాలని అనేక సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ పట్టించుకోకుండా లంబాడీలు, గిరిజ నేతరులను నియమించడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు.11వ తేదీన ప్రమాణ స్వీకారం జరుగు తుందని ప్రకటించినప్పటికీ దానిని రద్దు చేసి సేవాలాల్ జయంతి రోజున నిర్వహించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివాసీ సంస్కృతీసంప్రదాయాలను జాతర ట్రస్ట్ బోర్డు నియమాకంలో విస్మరిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల మనోభావాలను దెబ్బతీ స్తునా ్నరన్నారు.గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాక తప్పదని, 15వ తేదీన నియమించే ప్రమా ణ స్వీకారాన్ని రద్దు చేయాలని కోరారు. మంత్రి సీతక్క(%ావవిష్ట్రుఎన్ఘు%) కూడా ఎన్నికల ముందు కమిటీలో పూర్తిగా ఆదివాసీలతో ట్రస్ట్ బోర్డును నియమిస్తామని చెప్పారని, మాట తప్పకుండా హామీ నెరవేర్చాలని సుమన్ కోరారు.



# ఈ నెల 16న గ్రామీణ భారత్ బంద్..!

## రోడ్లపై నిరసన తెలుపనున్న రైతులు..!

**హైదరాబాద్ :**ఈ నెల 16న గ్రామీణ భారత్ బంద్ రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ నెల 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు దేశవ్యాప్తంగా ప్రధాన రహదారులపై రైతులు నిరసన తెలుపనున్నారు. పంజాబ్‌లో నిరసన సందర్భంగా రాష్ట్ర, జాతీయ రహదారుల్లో గణనీయమైన భాగాన్ని నాలుగు గంటల పాటు మూసివేయనున్నారు. బీకేయూ ప్రధాన కార్యదర్శి హరీందర్ సింగ్ లోఖోవాల్ గ్రామీణ భారత్ బంద్‌కు సంబంధించిన వ్యూహాన్ని వెల్లడించారు. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కి హామీ ఇచ్చే చట్టంతో సహా తమ డిమాండ్లను ఆమోదించాలని కేంద్రాన్ని ఒత్తిడి చేసేందుకు సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా నిరసనకు పిలుపునిచ్చాయి.ఎస్‌కేఎం నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు డాక్టర్ దర్శన్ పాల్ మాట్లాడుతూ డిసెంబర్‌లోనే గ్రామీణ భారత్ బంద్‌కు ప్లాన్ చేసినట్లు తెలిపారు. వ్యవసాయ పనులు, ఉపాధిహామీ పనులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ కార్మికులెవరూ పని చేయరన్నారు. అంబులెన్స్‌లు, వివాహాలు, చావులు, మెడికల్ షాపులు,

వార్తాపత్రికల సరఫరా, బోర్డు పరీక్షలకు వెళ్లే విద్యార్థులు, విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికుల అత్యవసర సేవలకు మినహాయింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. కూరగాయలు, ఇతర పంటల క్రయవిక్రయాలు, కొనుగోళ్లు నిలిచిపోతాయన్నారు.



# సాల్ట్ ప్రత్యామ్నాయాలతో హైబీపీ ముప్పునకు చెక్

**హైదరాబాద్ :** ప్రపంచవ్యాప్తంగా 140 కోట్ల మందిని వేధిస్తున్న హైపర్‌టెన్షన్‌తో హృద్రోగ సమస్యలు, ఇతర తీవ్ర అనారోగ్యాల బారినపడుతూ ఏటా 1.8 కోట్ల మంది మృత్యువాతన పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక స్పష్టం చేస్తోంది. ఉప్పు వాడకం తగ్గిస్తే ఈ మరణాలను చాలావరకూ నియంత్రించవచ్చని డబ్ల్యూహెచ్‌వో ఎప్పటినుంచో చెబుతూవస్తోంది.సాధారణ ఉప్పుకు బదులు సాల్ట్ ప్రత్యామ్నాయాలను వాడితే లోబీపీ ముప్పు లేకుండా పెద్దల్లో అధిక రక్తపోటు ముప్పు తగ్గిస్తుందని అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ జర్నల్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనం స్పష్టం చేసింది. సాధారణ ఉప్పు వాడేవారితో పోలిస్తే ప్రత్యామ్నాయ ఉప్పును వాడేవారిలో హైపర్‌టెన్షన్,

అధిక రక్తపోటుకు దారితీయడం 40 శాతం తక్కువగా ఉందని అధ్యయనంలో వెల్లడైంది.ఈ అధ్యయనంలో ఉప్పునకు ప్రత్యామ్నాయం వాడిన వారిలో సోడియంకు బదులు ఇతర పోషకాలు, పొటాషియం, నిమ్మరసం, ఇతర ఔషధ పదార్థాలు వాడారు. సాల్ట్ ప్రత్యామ్నాయాలుగా వెల్లుల్లి, మిరియాల పొడి, ఆనియన్ పౌడర్, అల్లం,

దాల్చినచెక్క వంటి మసాలా దినుసులు వాడవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఉప్పును పూర్తిగా మానివేయడం కంటే సరైన బీపీని కలిగిఉండేందుకు సాల్ట్ ప్రత్యామ్నాయాలు సమర్ధవంతంగా పనిచేస్తాయని అధ్యయనం తెలిపింది.సోడియం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపై ప్రజలు శ్రద్ధ వహించాలని అధ్యయన రచయిత



డాక్టర్ యాంగ్‌ఫెంగ్ వూ పేర్కొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## అబుదాబీలో తొలిహిందూ దేవాలయం

యాన్ని 27 ఎకరాల స్థలంలో నిర్మించారు. అరబ్ దేశాల్లో ఇదే అతిపెద్ద ఆలయం కావడం విశేషం. ఇది అబుదాబిలోని మొట్టమొదటి రాతితో నిర్మించిన హిందూ దేవాలయంగా ప్రసిద్ధి పొందింది. 27 ఎకరాల విస్తీర్ణంలో ఆలయాన్ని నిర్మించారు. హిందూ ధర్మాన్ని ప్రతిబింబించే విధంగా ఆలయాన్ని నిర్మించారు. ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు నరేంద్ర మోదీ యూఏఈ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతలను తెలుసుకుందాం. ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ ఆలయానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఏడు దేశాల కలయికతో అరబ్ ఎమిరేట్స్ ఏర్పడిన సంగతి తెలిసిందే. దీనిని ప్రతిబింబించేలా ఆలయంలో ఏడు గోపురాలను నిర్మించారు. అబుదాబి-దుబాయ్ హైవే సమీపంలో 55 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆలయాన్ని నిర్మించారు. ఈ దేవాలయం పశ్చిమాసియాలోనే అతి పెద్దది. ఈ ఆలయాన్ని 108 అడుగుల ఎత్తు, 262 అడుగుల పొడవు, 180 అడుగుల వెడల్పుతో డైనమిక్స్‌లో నిర్మించారు. రాజస్థాన్ నుంచి దిగుమతి చేసుకున్న పాలరాయిని ఆలయ నిర్మాణానికి ఉపయోగించారు. ఇటాలియన్ మార్బుల్ బయటి నిర్మాణం కోసం ఉపయోగించబడింది. వేల మంది శిల్పులు, కార్మికులు ఆలయ నిర్మాణంలో భాగమయ్యేందుకు మూడేళ్లపాటు శ్రమించారు. ఆలయం వద్ద 402 పాలరాతి స్తంభాలను ఏర్పాటు చేశారు. ప్రతి స్తంభంపై దేవతల శిల్పాలు, నెమళ్లు, ఏనుగులు, ఒంటెలు, సూర్యచంద్రులు, సంగీత వాయిద్యాలు ఉన్నాయి. ఆలయ నిర్మాణానికి దాదాపు రూ.700 కోట్లు వెచ్చించారు. రాజస్థాన్ మరియు గుజరాత్ నుండి దాదాపు 2,000 మంది ఈ ప్రాజెక్ట్‌లో పనిచేశారు. ఆలయ నిర్మాణంలో అయోధ్య ఉక్కులాగా కాంక్రీటు, సిమెంట్‌ను ఉపయోగించలేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, రాళ్లను అనుసంధానించారు. భారతదేశంలో 25,000 కంటే ఎక్కువ విడిభాగాలను సిద్ధం చేశారు. విడిభాగాలను యూఏఈలో అసెంబుల్ చేసి నిర్మాణానికి వినియోగించారు. ఆలయ ప్రాంగణంలో 5,000 మంది కూర్చునే విధంగా రెండు కమ్యూనిటీ హాళ్లను నిర్మించారు. భక్తుల బస కోసం మరో భవనాన్ని నిర్మించారు. ఇది అరేబియా మరియు ఇస్లామిక్ శైలిలో నిర్మించబడింది. రామాయణం, శివపురాణం, భాగవతం, మహాభారతం, జగన్నాధుడు, శ్రీవేంకటేశ్వరుడు, అయ్యప్ప కథలు కూడా రాళ్లపై చెక్కబడ్డాయి. గంగా, యమునా నదులను ప్రతిబింబించేలా ఆలయం కింద ప్రత్యేక ఫోకస్ లైట్లను ఏర్పాటు చేశారు.

## మాతృభాషను రక్షించుకోవాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్ (క్విక్ టుడే) :** ప్రతి ఒక్కరు తమ మాతృభాషను రక్షించుకోవాలని ఇంగ్లీష్ పై మోజు ఉండాలి కానీ తమ మాతృభాషను చంపుకోకూ డదని అందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు మాతృభాషను విధిగా నేర్పించి మాతృభాషను రక్షించుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపా రు. వసంత పంచమి( శ్రీ పంచమి) పర్వదినాన్ని పురస్కరించుకొని అంబర్పేట లోని మహంకాళి ఆలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## టీఎస్ఆర్టీసీ

హైదరాబాద్‌తో పాటు వేములవాడ, కాళేశ్వరం సహా వివిధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే రూట్లలో ఎక్కువగా ప్రయాణం చేస్తున్నారు. మొత్తంగా ఈ అద్భుత అవకాశాన్ని మహిళలు చక్కగా వినియోగించుకుంటున్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఒకటి. ఈ హామీ అమలుపై సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఎండీతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సోనియా గాంధీ పుట్టిన రోజు అయిన డిసెంబర్ 9 నుంచి అమలులోకి తీసుకొచ్చారు. మహాలక్ష్మి పథకం అమలుతో.. 60 శాతం మంది మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటున్నారు. అయితే ప్రస్తుతం టీఎస్‌ఆర్టీసీ వద్ద అద్దె వాటితో కలిపి మొత్తం 9,100 బస్సులున్నాయి. ఉచిత ప్రయాణం వల్ల రోజువారీ అదనపు ప్రయాణికుల సంఖ్య 12 లక్షల నుంచి 15 లక్షలకు చేరింది. మహాలక్ష్మి పథకం మొదలైన తర్వాత ఆర్టీసీకి అదనంగా 150 బస్సులు సమకూరాయి. ఇంకా 4 వేల అదనపు బస్సులు కావాల్సి ఉంది. దీంతో కొత్త బస్సులు కావాలని ఆర్టీసీ అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించారు. 2,000 మంది డ్రైవర్లను ఉన్నపళంగా రిక్రూట్ చేసుకోవాలని ప్రతిపాదించారు. దాంతో ప్రభుత్వం దశల వారీగా కొత్త బస్సుల్ని ప్రవేశపెడుతోంది. వీలైనంత త్వరగా ఎక్కువ బస్సుల్ని అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది.

## చేతకాకుంటే

నీళ్లు వచ్చినయ్.. ఇప్పుడు ఎందుకు వస్తలేవు అని ప్రజలు ఆలోచించరా..? అని హరీశ్‌రావు అడి గారు. ఇప్పటికీ నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంది. అదే విషయాన్ని ఇంజినీర్లు కూడా చెబు తున్నారు. వాళ్లకు చేతకాకపోతే మాకు ప్రభుత్వాన్ని అప్పజెప్పమనండి. మేం చేసి చూపిస్తాం. రేవంత్ రెడ్డిని రాజీనామా చేయమను. నేను ఎక్కి చేపిస్తా. రేవంత్‌ను దిగమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తా. నాకు మద్దతు ఇస్తా అంటే ఐయామ్ రెడీ టు టేక్ ఇట్. ఆయనకు చేతకాదు.. హరీశ్‌రావు నీవు చేయ్ అంటే చేసి చూపిస్తా. రైతులకు నష్టం కలగకుండా పునరుద్ధరణ చర్యలు చేపట్టమని కోరుతున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## తెలంగాణలో కొనసాగుతున్న బదిలీల పర్వం

కూడా భారీగా బదిలీలు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖలో మొత్తం 105 మంది అధికారులను బదిలీ చేశారు. సోమవారం జారీ చేసిన ్తత్తర్వులతో సీఈవో, డీఆర్డీవో, అడిషనల్ డీఆర్డీవో, డీపీవోలను బదిలీ చేశారు. 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లును తెలంగాణ ఆబ్కారీశా ఖలో బదిలి చేశారు. ఇద్దరు ఉప కమిషనర్లతో పాటు 9 మంది సహాయ కమిషనర్లకు ప్రభు త్వం బదిలీ ఉత్తర్వులు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 132 మంది తహశీల్దార్లు బదిలీ అయ్యారు. వారితో పాటు 32 మంది డిప్యూటీ కలెక్టర్‌లు (ఆర్డీవో) లు బదిలీ చేశారు.

## రణరంగమైన రైతుల

చర్చలకు సిద్ధమ ంటూనే ఇప్పటికిప్పుడు కనీస మద్దతు ధరపై చట్టం చేయలేమని చెబుతోంది. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా 'ఢిల్లీ చలో' ఆందోళనకు పిలుపునిచ్చాయి.పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి ఉదయం 10 గంటలకు మహిళలతోసహా రైతులు ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో దిల్లీకి బయలు దేరారు. బారికేడ్లను ధ్వంసం చేసేందుకు వారు జేసీబీనీ వెంట తెచ్చుకున్నారు. అక్కడికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరియాణా, పం జాబ్ సరిహద్దు ప్రాంతం శంభు నుంచి ము ందుకు కదలకుండా పోలీసులు అడ్డుకున్నారు. పలుచోట్ల ముళ్ల కంచెలు, కాంక్రీటు దిమ్మెలు, మేకులతో రోడ్డుకు అడ్డుగా పోలీసులు పెట్టిన ఆటంకాలను తొలగించేందుకు రైతులు ప్రయత్నించారు. బారికేడ్లను ట్రాక్టర్లతో తొలగించేందుకు యత్నించగా పోలీసులు బాష్ప వాయు గోళాలను ప్రయోగించారు. జల ఫిరం గులనూ రైతులపైకి పోలీసులు ప్రయోగించారు.

## మరో పదేళ్లు నేనే సీఎం

కాదని దున్నపోతును తెచ్చుకున్నారని కేసీఆర్ అంటున్నారు.. నిన్న అసెంబ్లీలో అటెండర్ రేసు గుర్రం వచ్చిందని చెప్పాడంటూ కౌంటర్ ఇచ్చారు. చచ్చిన పామును చంపే అలవాటు తమకు లేదన్నారు. 10 ఏళ్ల క్రిందట కేసిఆర్ పెట్టిన సంతకాలు ఇప్పుడు గుదిబండగా మారాయని.. అడ్డా మీద కొట్లడటం కాదు చట్ట సభలోకి రావాలంటూ రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్స్ కు రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు.

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఆరోసారి ఈడీ సమన్లు

**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం మరోసారి సమన్లు జారీ చేసింది. మద్యం పాలసీ కేసులో ఆరోసారి సమన్లు పంపింది. ఫిబ్రవరి 19న తమ కార్యాలయంలో హాజరు కావాలని అం దులో పేర్కొంది. అయితే తనను అరెస్ట్ చేయ డానికి చట్టవిరుద్ధ ప్రయత్నాలు జరుగుతున్నాయని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఎన్నికల్లో ప్రచారం చేయకుండా తనను నిరోధించే లక్ష్యంగా ఈడీ సమన్లు జారీ చేస్తున్నదని విమర్శించారు.

# యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**న్యూఢిల్లీ:** ఇండియన్ సివిల్ సర్వీసుల్లో 1,056 పోర్టుల భర్తీకి సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్ పరీక్షకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమి షన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. బుధవారం నుంచి వచ్చే నెల మార్చి 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రిలిమినరీ పరీక్ష మే 26న, మెయిన్స్ అక్టోబర్ 19న జరుగనున్నది. దాంతో పాటు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ 150 పోస్టు భర్తీకి సైతం ప్రత్యేకంగా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొం దిన విద్యాసంస్థల నుంచి బ్యాచిలర్ డిగ్రీ లేదా తత్సమాన కోర్సుల్లో ఉత్తీర్ణత కలిగి ఉండాలి. దరఖాస్తు చేసుకునే అబ ్యర్థుల వయసు 21-32 సంవత్సరాల మధ్య ఉండాలి. అయితే, రిజర్వేషన్ల ఆధారంగా మినహాయింపు సైతం ఉంటుంది. ఓబీసీ, ఇతర అభ్యర్థులకు రూ.100 చెల్లించాలి. మహిళలు, ఎస్టీ, ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు నుంచి మినహాయింపు ఉం టుంది.దరఖాస్తు ఎలా చేసుకోవాలి..సివిల్ సర్వీస్ ఎగ్జామ్ రాజే ందుకు యూపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ లాగిన్ చేయాలి. హెూమ్ పేజీలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలి మినరీ ఎగ్జామినేషన్ 2024 లింక్‌పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేలా కొత్త విండో ఓపెన్ అవు తుంది. మొదట రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక అకౌంట్‌లోకి లాగిన్ ఇవ్వాలి. ఆ తర్వాత ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్‌ను నింపి.. ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత పేజీని డౌన్‌లోడ్ చేసుకొని పెట్టుకోవాలి. ఏదైనా అవసరం కోసం హార్డ్ కాపీని తమ వద్ద ఉంచుకోవాలి. అభ్యర్థులు దరఖాస్తును నింపే సమయంలో కొన్ని పత్రాలను జమ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం వర్కింగ్‌లో ఉన్న ఈ మేయిల్ ఐడీ, మొబైల్ నంబర్, స్కాన్డ్ ఫొటో, సతకం, గుర్తింపు కార్డు, విదార్హతలకు సంబంధించి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది.ఎవరు అర్హులు ?ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్, ఇండియన్ పోలీస్ సర్వీస్ కోసం, అభ్యర్థి తప్పనిసరిగా భారత పౌరుడై ఉండాలి. ఇతర సర్వీసెస్ కోసం అభ్యర్థి తప్పనిసరిగా భారత పౌరులతో పాటు నేపాల్, భూటాన్ పౌరులు సైతం దరఖాస్తు చేసుకునేందుకు వీలుంటుంది. భారతదేశంలో శాశ్వతంగా స్థిరపడాలనే ఉద్దేశంతో జనవరి 1, 1962 కంటే ముందు భారత దేశానికి వచ్చిన టిబెటన్ శరణార్థ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పాకిస్తాన్, బర్మా, శ్రీలంక, తూర్పు ఆఫ్రికా దేశాలైన కెన్యా, ఉగాండా, యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా, జాంబియా, మలావి, జైర్, ఇథియోపియా, వియత్నాం నుంచి వచ్చిన భారతీయ సంతతికి చెందిన వ్యక్తులు సైతం దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.పరీక్ష ఎలా ఉంటుందంటే..?సివిల్ సర్వీసెస్ పరీక్షలో ప్రశ్నలు ఆబ్జెక్టివ్ రూపంలో ఇస్తారు. నెగెటివ్ మార్కులు సైతం ఉంటాయి. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ రాసేందుకు అర్హత సాధిస్తారు. మెయిన్స్ పరీక్ష డిస్క్రిప్టివ్ విధానంలో ఉంటుంది.

Government of India
Union Public Service Commission

ఉత్తీర్ణత సాధించిన అభ్య ర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి రూల్‌ఆఫ్ రిజర్వేషన్ ఆధా రంగా ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు. తెలంగాణలో హైదరాబాద్, వరంగల్‌లో పరీక్ష కేంద్రాలు ఉండగా.. ఏపీలో విజ యవాడ, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురంలో జరుగనున్నాయి.

# హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కొనసాగింపు సాధ్యం కాదు

## : మంత్రి బొత్స

**అమరావతి :** హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధాని కొనసాగింపు సాధ్యం కూడా కాదని ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. విభజన హామీల సాధనే మా పార్టీ విధానమని బుధవారం మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. వైసీపీ ప్రాంతీయ సమన్వయ కర్త వైవీ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని, బాధ్యత గల వ్యక్తులు అలా మాట్లాడరని పేర్కొన్నారు.ఉమ్మడి రాజధాని విభజన చట్టంలో కేంద్రం ఇచ్చిన హామీలను ప్రస్తావించారని హైదరాబాద్ గురించి మాట్లాడలేదని స్పష్టం చేశారు. కేంద్రం చట్టబద్ధంగా రాష్ట్రాన్ని విభజించిన తరువాత రాజధాని విషయంలో మళ్లీ తాము ఎందుకు అడుగుతామని ప్రశ్నించారు. కేంద్రానికి ఇష్టముంటే హైదరాబాద్ ఉమ్మడి రాజధాని విషయంపై ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రత్యేక హెూదాపై ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని,
ఇంకా పరిష్కారం కాని వాటిపై ప్రభుత్వం దృష్టి పెడుతుందని అన్నారు.టీటీడీ మాజీ చైర్మన్ , వైసీపీ ప్రాంతీయ సమన్వయ కర్త వైవీ సుబ్బారెడ్డి నిన్న ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను మరికొద్ది రోజుల పాటు కొనసా గించాలని కేంద్రాన్ని కోరుతామని వ్యాఖ్యనించారు. విశాఖపట్నంలో రాజధాని ఏర్పాటుకు న్యాయ స్థానంలో కేసు నడుస్తుండడం వల్ల ఈ కేసు



పూర్తయ్యేంత వరకు రాజధానిని జూన్ 2 వరకు ఉన్న గడువును పొడగించాలని కోరాలని ఏపీ ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలు వివాదస్పదమవుతుండడంతో మంత్రి బొత్స బుధవారం రాజధాని హైదరాబాద్‌పై సమాధానమిచ్చారు.

# పేటీఎం ఎం-క్యాప్ రూ.26 వేల కోట్లు లాస్..

## ఈడీ దర్యాప్తును ఎదుర్కోనున్న ఫిన్ టెక్ సంస్థ..

## కారణమిదేనా..?!

ఆర్బీఐ నిషేధంతో తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న ప్రముఖ ఫిన్ టెక్ సంస్థ 'పేటీఎం' షేర్ బుధవారం పది శాతం నష్టంతో తాజా లోయర్ సర్క్యూట్‌ను తాకింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంకింగ్ లిమిటెడ్ (పీపీబీఎల్)లో ఆర్థిక లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రాథమిక దర్యాప్తు చేపట్టనున్నట్లు సమాచారం. నిధుల దారి మళ్లింపు జరిగినట్లు ఆరోపణలు వస్తే ఈడీ దర్యాప్తు చేస్తుందని ఇంతకుముందు కేంద్ర రెవెన్యూశాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఎన్ఎస్ఈలో బుధవారం మధ్యాహ్నం 3.10 గంటలకు పేటీఎం షేర్ రూ.342.15 వద్ద ట్రేడయింది. ఇది తాజా లైఫ్ టైం కనిష్టం కావడంతోపాటు తాజాగా మరో 10 శాతం నష్టపోయింది.గతేడాది అక్టోబర్‌లో ఆల్ టైం గరిష్ట స్థాయి రూ.998.3 పలికిన పేటీఎం స్క్రిప్ట్.. బుధవారం నాటికి 65 శాతం పతనమైంది. జనవరి 31 నుంచి పేటీఎం షేర్లు 53 శాతం నష్టపోయాయి. గత నెల 31 నుంచి ఇప్పటి వరకు పది సెషన్లలో పేటీఎం రూ.26 వేల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయింది. ఆర్బీఐ నిషేధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా కిరాణా స్టోర్లు తమ దుకాణాల వద్ద ఉన్న పేటీఎం కరో ప్రచార స్టిక్కర్లను తొలగిస్తున్నాయి. పేటీఎంపై ఆంక్షలు సమీక్షించే ప్రసక్తి లేదని ఆర్బీఐ తేల్చి చెప్పడంతో




ఆ సంస్థ స్టిక్కర్లను కిరాణా సంస్థలు తొలగిస్తున్నాయి. ఒడిదొడుకుల్లో ఉన్న పేటీఎం స్క్రిప్ట్ రూ.275కి పడిపోతుందని గ్లోబల్ బ్రోకింగ్ ఏజెన్సీ మాక్వైర్ అంచనా వేసింది.

# బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ :** భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి నియామకం అయ్యారు. మహేశ్వర్ రెడ్డిని బీజేఎల్‌పీ నేతగా నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. బీజేఎల్‌పీ ఉపనేతలుగా పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి నియామకం అయ్యారు. శాసనమండలి పక్షనేతగా ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి నియామకం అయ్యారు. మహేశ్వర్ రెడ్డి నిర్మల్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన సంగతి తెలిసిందే.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 4 స్థానాల్లో బీజేపీ విజయం సాధించడంతో ఆ జిల్లాకు చెందిన మహేశ్వర్ రెడ్డికే బీజేఎల్పీ నేతగా ఎక్కువ అవకాశాలున్నాయని గతంలో వార్తలు వచ్చిన విషయం



విదితమే. మహేశ్వర్ రెడ్డి 2009లో ప్రజారాజ్యం తరపున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందే మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాల్లో విజయం సాధించింది.
ఇందులో గోషా మహల్ నుంచి రాజాసింగ్ హ్యాట్రిక్ విజయం సాధించగా.. ఆదిలాబాద్ నుంచి పాయల్ శంకర్, సిర్పూర్ కాగజ్‌నగర్ నుం చి పాల్వాయి హరీష్‌బాబు, నిర్మల్ నుంచి ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముథోల్ నుంచి రామారావు పటేల్, నిజామాబాద్ అర్బన్ నుంచి ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ నుంచి రా కేశ్ రెడ్డి, కామారెడ్డి నుంచి కాటిపల్లి వెంకటరమణా రెడ్డి గెలి చారు.

# రైతులను నేరస్తులుగా పరిగణించలేం

## : ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె




**న్యూఢిల్లీ:** తమ డిమాండ్ల కోసం రైతులు మరోసారి నిరసనలు, ఆందోళనలకు దిగారు. అయితే వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. భారతరత్న అవార్డు గ్రహీత ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె మధుర స్వామినాథన్ దీనిపై స్పందించారు. రైతులు అన్నదాతలని, వారిని నేరస్తులుగా పరిగణించలేమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ స్వామి నాథన్‌కు భారతరత్న పక్రటించిన సందర్భంగా మంగళవారం ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టి ఇట్యూట్ (ఐఏఆర్ఐ) ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మధుర మాట్లాడారు. 'పంజాబ్ రైతులు ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్నారు.
వార్తాపత్రికల కథనాల ప్రకారం, హర్యా నాలో వారి కోసం జైళ్లు సిద్ధం చేశారు. రైతులను నిరోధించేందుకు బారికేడ్లతోపాటు అన్ని ఏరా ఇట్లు జరుగుతున్నాయి. వారు రైతులు, నేరస్తులు కాదు' అని అన్నారు.కాగా, రైతులతో మాట్లాడాలని దేశంలోని ప్రముఖ శాస్త్రవేత్తలందరినీ తాను అభ్యర్థిస్తున్నానని మధుర అన్నారు. అన్నదాతలను నేరస్తులుగా పరిగణించలేమన్న ఆమె, వారి సమస్యలకు పరిష్కారాలు వెతకాలని సూచించారు. ఇది తన విన్నపమని తెలిపారు. ఎంఎస్ స్వామినాథన్‌ను మనం గౌర విం ఇచాలంటే, భవిష్యత్తు కోసం ప్లాన్ చేస్తున్న ప్రతి వ్యూహంలో రైతులను మనతో తీసుకెళ్లాలని కోరారు.

# కాళేశ్వరం విషయంలో గోరంతను కొండంత చేయొద్దు

## : కడియం శ్రీహరి



**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గోరంతను కొండంత చేయొద్దని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హితవు పలికారు. ఓట్ ఆన్ బడ్జెట్‌పై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా అనేక రిజర్వాయర్లు వచ్చాయి. దానికి అనుబంధంగా ఎన్నో ప్రాజెక్ట్‌లు నిర్మించుకున్నాం.నీటి నిల్వ నిల్వ సామర్థ్యం పెరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరం జలాలతో తెలంగాణలో పెద్ద ఎత్తున పంటలు పండుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉందని చెప్పారు.
మేడిగడ్డ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డపై ప్రభుత్వం పూర్తి విచారణ చేప ట్టాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీని వెంటనే రిపేరు చేయాలన్నారు. ఏవైనా చిన్న చి న్న సమస్యలు ఉంటే మరమ్మతులు చేసుకోవాలేగానే ప్రాజెక్టే సరి కాదన్నట్లు మాట్లాడటం సరికాదన్నారు.

# విషాదం.. అడవి పంది దాడిలో రైతు మృతి



**మెదక్ :** అడవి పంది దాడిలో ఓ రైతు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం అజ్జమర్రి గ్రామ లో బుధవారం చోటుచేసుకుంది. మృతుడి కొడుకు పోచయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు పన్నాల శంకరయ్య(59) రోజువారీగా తన పొలంలో పనులు చేస్తుండగా అకస్మాత్తుగా అడవి పంది అతడిపై దాడి చేసింది.ఈ ప్రమాదంలో శంకరయ్య తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన అతడి కుమారుడు, స్థానికులు హుటా హుటిన నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. శంకరయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు.

# కొత్త డిమాండ్లను ఎందుకు తెస్తున్నరు.. ?

## : కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్



**హైదరాబాద్ :** రైతుల ఛలో ఢిల్లీ పిలుపుతో దేశ రాజధాని సరిహద్దులను మూసివేశారు. నగరంలోకి రైతులను రానివ్వకుండా భారీగా బలగాలను మోహరించారు. అయితే, రైతుల నిరసనపై కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ స్పందించారు. కొత్త డిమాండ్లను ముందుకు తెచ్చిన నేపథ్యంలో రాష్ట్రాలతో చర్చించేందుకు సమయం కావాలన్నారు. రైతు నాయకులు వచ్చి ప్రభుత్వంతో చర్చలు జరపాలని సూచించారు. వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించేందుకు, రైతుల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో అనేక చర్యలు తీసుకుందన్నారు.రైతులు డిమాండ్ల నేపథ్యంలో ప్రభుత్వం సీనియర్ నాయకులను పంపి చర్చలు కొనసాగించిందన్నారు. నిన్న చండీగఢ్‌లో సమావేశం జరిగిందని.. ఇందులో చర్చిద్దామని చెబుతుండగానే రైతు నాయకులు లేచి వెళ్లిపో యా రన్నారు. కొత్త డిమాండ్లు చేస్తే మరింత సమయం కావాలన్నారు. రాష్ట్రాలతో చర్చలకు సమ యం కావాలి.. చర్చలను కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. డిమాండ్లు చా లా వరకు ఆమోదించబడ్డాయన్న ఆయన.. అయితే, కొత్త డిమాండ్లపై చర్చించేందుకు మరి ంత సమయం కావాలన్నారు. విధ్వంసం, హింసకు పాల్పడొద్దని ఆందోళనకారులను అభ్యర్థించారు. రైతు నాయకులు వచ్చి చర్చించాలని కోరుతున్నానన్నారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది . అల్లూరి సీతా రామ రాజు జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సు మిత్ కుమార్‌ను పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా బదిలీచేస్తూ బుధ వారం ఉత్తర్వులు జారీ చేసింది పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతిని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా బదిలీ చేశారు.అల్లూరి జిల్లా కలెక్టర్‌గా ఎం. విజయసునీతను నియమించారు. సివిల్ సప్లయిస్ ఎండీ వీరపాండియన్‌కు డైరెక్టర్‌గానూ అదనపు బాధ్యతలు అప్పగించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేస్తున్న రాహుల్ పాండేను బాధ్యతల నుంచి రిలీవ్ చేస్తూ జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## రిలయన్స్‌ఎ20 లక్షల కోట్లు

# రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

**ముంబై :** రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ఖాతాలో ఓ అరుదైన ఘనత చేరింది. బిలియనీర్ ముకేశ్ అంబానీ నేతృత్వంలోని ఈ హెవీ వెయిట్ షేర్ల సంస్థ మార్కెట్ విలువ.. మంగళవారం ఏకంగా రూ.20 లక్షల కోట్లను దాటేసింది. ఇంట్రా–డే ట్రేడింగ్‌లో ఈ రికార్డు నమోదవగా, ఈ గుర్తింపును సాధించిన తొలి భారతీయ సంస్థగా ఆర్ఐఎల్ చరిత్రకెక్కింది. సోమవారం ముగింపుతో పోల్చితే ఒకానొక దశలో 1.88 శాతం పుంజుకొని రిలయన్స్ షేర్ విలువ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో రూ.2,957.80 స్థాయిని తాకింది. దీంతో సంస్థ మార్కెట్ విలువ రూ.20,01,279.72 కోట్లుగా నమో దైంది .దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన మరే భారతీయ సంస్థ మార్కెట్ విలువ కూడా ఈ స్థాయికి చేరలేదు. అయితే షేర్ విలువ మళ్లీ పడిపోవడంతో కంపెనీ మార్కెట్ విలువ కూడా దిగ జారింది. చివరకు 0.90 శాతం వృద్ధితో రూ.2,928.95 వద్ద స్థిరపడింది. మార్కెట్ విలువ కూడా రూ.19,81,635. 72 కోట్లకు పరిమితమైంది. అటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) ట్రేడింగ్‌లోనూ రిలయన్స్ షేర్ విలువ ఆకట్టుకున్నది. ఒకానొక దశలో 52 వారాల గరిష్ఠాన్ని తాకుతూ 1.89 శాతం పెరిగి రూ.2,958 స్థాయికి వెళ్లింది. చివరకు 0.74 శాతం లాభంతో రూ.2,926.20 వద్ద ముగిసింది.లాభాల్లో స్టాక్ మారె ్కట్లుదేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కోలుకున్నాయి. సోమ వారం భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు.. తిరిగి లాభాల్లోకి వచా ్చయి. బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 482.70 పాయింట్లు లే




దా 0.68 శాతం పుంజుకొని 71,555.19 వద్ద ముగిసింది. ఇంట్రా–డేలో 71,662.74 పాయింట్ల గరిష్ఠాన్ని అందుకోగా.. 70,924.30 పాయింట్లు కనిష్ఠానికీ దిగజారింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 127.20 పాయింట్లు లేదా 0.59 శాతం అం దుకుని 21,700 స్థాయికి ఎగువన 21,743.25 వద్ద నిలి చింది. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, ఐటీ రంగాల షేర్లకు మదు పరుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించింది.జనవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం దిగిరావడం కలిసొచ్చినట్టు చెప్తున్నారు. షేర్ల వారీ గా చూస్తే.. సెన్సెక్స్‌లో ఐసీఐసీఐ బ్యాంక్ గరిష్ఠంగా 2.46 శాతం పెరిగింది. యాక్సిస్ బ్యాంక్, విప్రో, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు కూడా పెరిగాయి. రంగాల వారీగా.. సరీ ్వసెస్, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు 1.45 శాతం, 1.44 శాతం, 1.23 శాతం చొప్పున పుంజుకొన్నాయి. ఎనర్జీ, టెక్ రంగాలు కూడా 1.03 శాతం, 0.40 శాతం చొప్పున లాభపడ్డాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.18 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.61 శాతం మేర పెరిగాయి. ప్రధాన ఆసియా మార్కెట్లలో జపాన్, చైనా లాభాల్లో.. హాంకాంగ్ నష్టాల్లో ముగిశాయి.రెండు వారాల్లో లక్ష కోట్లుగడిచిన రెండు వారాల్లో రిలయన్స్ మార్కెట్ విలువ దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఎగబాకింది. ఈ ఆయిల్ టు టెలికం కంపెనీ.. ఇప్పటికే మార్కెట్ విలువ ప్రకారం టాప్–10 దేశీయ సంస్థల్లో అగ్రస్థానంలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. రిలయన్స్ తర్వాత దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఉన్నది. మూడో స్థానంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఉండగా, ఆ తర్వాత వరుసగా ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యునిలివర్ లిమిటెడ్ (హెచ్‌యూఎల్), ఐటీసీ సంస్థలున్నాయి.కాగా, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లకు పెద్ద ఎత్తున డిమాండ్ రావడంతో గత నెలే సంస్థ మార్కెట్ విలువ రూ.19.56 లక్షల కోట్లను తాకింది. కానీ నిరుడు మార్చిలో రూ.18 లక్షల కోట్ల మార్కును అధిగమించగా.. రూ.20 లక్షల కోట్లను చేరడానికి ఎంతో సమయం పట్టకపోవడం విశేషం. ఈ ఆర్థిక సంవత్సరం (2023–24) మూడో త్రైమాసికం (అక్టోబర్–డిసెంబర్)లో రిలయన్స్ నికర లాభం 9 శాతం పెరిగి రూ.17,265 కోట్లుగా ఉన్న సంగతి విదితమే.

# పేటీఎంలో ఉద్యోగాలు పేటీఎం కొత్త ఉద్యోగాలిస్తున్నది

**న్యూఢిల్లీ :** పేటీఎం కొత్త ఉద్యోగాలిస్తున్నది. సంస్థలో వివిధ స్థానాల్లో ఉన్న ఖాళీల భర్తీకి ఉద్యోగుల్ని తీసుకుంటున్నది. నైపు ణ్యం, ప్రతిభ కలిగినవారికి పెద్దపీట వేస్తామని పేటీఎం రిక్రూ ట్‌మెంట్ భాగస్వామి పేజ్‌గ్రూప్ తెలిపింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పీపీబీఎల్)పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆంక్షల నేపథ్యంలో ఇదిప్పుడు ప్రాధాన్యతను సంతరి ంచుకుంటున్నది. ప్రోడక్ట్, బిజినెస్ డివిజన్లలో ఉన్న వివిధ స్థాయిల్లో నియామకాలను చేపడుతున్నట్టు పేటీఎం వెబ్‌సైట్‌పై ప్రకటించారు. 'పేటీఎం బిజినెస్ కోసం అత్యుత్తమ సామర్థ్యం, అత్యంత ప్రతిభ కలిగినవారిని ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాం. ఈ నియామకాలు ఇలాగే కొనసాగవచ్చు. ముఖ్యంగా సంస్థలో ప్రోడక్ట్, వ్యాపార విభాగాల బలోపేతంపై దృష్టి పెట్టాం. అందుకే ఈ స్థాయిల్లో ఉన్న ఖాళీల భర్తీకి తొలి ప్రాధాన్యత ఇస్తున్నాం' అని పేజ్‌గ్రూప్ ఎండీ అంకిత్ అగర్వాల అన్నారు.వీడుతున్న ఉద్యో గులు?ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో తీవ్ర భయాందోళనకు గుర వుతున్న పీపీబీఎల్ ఉద్యోగులు.. ఆ సంస్థను పెద్ద ఎత్తునే వీడు తున్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఇటు ఖాళీల భర్తీకి, అటు




మిగతా ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు ఈ రిక్రుట్ మెంట్లు దోహదం చేస్తాయని పేటీఎం భావిస్తున్నది. పేటీఎంలో దాదాపు 30వేల ఉద్యోగులున్నట్టు అంచనా. కాగా, ఈ నెల 29 తర్వాత పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌లోని ఖాతాలు, ప్రీ–పెయిడ్ సాధనాలు, ఫాస్టాగ్స్, ఈ–వ్యాలెట్లలో కస్టమర్లు డిపాజిట్లు లేదా టాప్–అప్‌లను చేయరాదని, బ్యాంక్ కూడా వాటిని అంగీ కరిం చరాదని జనవరి 31న ఆర్బీఐ ఆంక్షలు పెట్టిన విషయం తెలి సిందే. ఇప్పటికే కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపైనా బ్యా ంక్‌పై ఆంక్షలుండగా, ఈ పరిమితులతో దాదాపుగా సంస్థ సేవలు నిలిచిపోయినట్టే అవుతున్నది. ఎన్నిసార్లు హెచ్చరించినా నిబం ధనల అమలులో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ నిర్లక్ష్య ధోం ణినే అనుసరించిందని, అందుకే ఇలా కఠిన నిర్ణయం తీసు కో వాల్సి వచ్చిందని ఆర్బీఐ చెప్తున్న సంగతీ విదితమే. యాప్ ద్వారా వ్యా లెట్, యూపీఐ సేవల్ని అందిస్తున్న పేటీఎం అను బంధ సంస్థే ఈ పీపీబీఎల్.విశ్వాసాన్ని కోల్పోంవిశ్వాసాన్ని కోల్పో బో మని.. కొత్తదనం, సమర్థతకు కట్టుబడి ఉన్నామని పేటీఎం ఈ సంద ర్భంగా స్పష్టం చేసింది. మా ఉద్యోగుల్లో నమ్మకం, ఉత్సా హం.. భవిష్యత్తుకు బాటలు వేస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసి ంది. చురుకుదనం, మార్గదర్శకత, వినూత్న స్ఫూర్తి వల్ల దేశ ంలోని ప్రతిభావంతులకు ఇప్పటికీ పేటీఎం అంటే మిక్కిలి ఆకర్ష ణీయ మైన సంస్థేనని పేటీఎం రిక్రుట్‌మెంట్ అనుబంధ సంస్థ ఈఎంఏ పార్ట్‌నర్స్ ఇండియాకు చెందిన బ్యాంకింగ్, ఆర్థిక సేవ లు, టెక్నాలజీ విభాగాల సీనియర్ పార్ట్‌నర్ రీత్ భంబానీ అన్నారు.

# తగ్గుతున్న ఆర్బీఐ బంగారం కొనుగోళ్లు రికార్డు

**న్యూఢిల్లీ :** రికార్డు గరిష్ఠస్థాయి సమీపంలో ధర ఉన్నందున, ఇతర ప్రపంచదేశాల కేంద్రబ్యాంక్‌ల బాటలోనే రిజర్వ్‌బ్యాంక్ బంగారం కొనుగోళ్లకు తగ్గిస్తున్నది.2023లో గత ఆరేండ్లలో ఎన్నడూలేనంత తక్కువ పుత్తడిని కొన్నది. 2023 డిసెంబర్ చివరినాటికి ఆర్బీఐ వద్ద 25.84 మిలియన్ల ఔన్సుల బంగారం నిల్వలు ఉన్నాయి. అంతక్రితం ఏడాది ఇవి 25.32 మిలియన్ ఔన్సులుకాగా, గత ఏడాది మొత్తం మీద ఆర్బీఐ 52 మిలియన్ ట్రాయ్ ఔన్సుల పుత్తడిని మాత్రమే కొనుగోలు చేసింది.ఒక ట్రాయ్ ఔన్సు 31.1 గ్రాములకు సమానం. విదేశీ మారక నిల్వ ల్ని వివిధీకరించే వ్యూహంలో భాగంగా 2017 డిసెంబర్‌లో బంగారాన్ని కొనడం ప్రారంభించిన తర్వాత ఇంత కనిష్ఠంగా నిల్వల్ని పెంచుకోవడం ఇదే ప్రథమం. వాస్తవానికి పరిమాణం రీత్యా కొనుగోళ్లు తగ్గినప్పటికీ, డాలర్ల నిల్వలతో పోలిస్తే బంగా రానికి ఆర్బీఐ అధికంగానే కేటాయిస్తున్నదని, విలువ పెరిగి




నందున తక్కువ పరిమాణంలో పుత్తడి నిల్వలు సమకూ రుతున్నాయని బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ ఎకనామిస్ట్ మదన్ సబ్న వీస్ చెప్పారు.కొంత విదేశాల్లో, మరికొంత దేశం లో.. రిజర్వ్‌బ్యాంక్ వద్ద 2023 సెప్టెంబర్ చివరినాటికి 800.79 మెట్రిక్ టన్నుల బంగారం (39.89 టన్నుల గోల్డ్ డిపాజిట్లతో సహా) ఉన్నది. ఇందులో 388.06 టన్నుల బంగారాన్ని విదేశాల్లో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ (బీఐఎస్) కస్టడీలో ఉంచగా, 372.84 టన్నులు దేశీయంగా భద్రపర్చింది. విలువరీత్యా చూస్తే ఆర్బీఐ వద్దనున్న విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా గత ఏడాది సెప్టెంబర్ చివరినాటికి మార్చినెలతో పోలిస్తే 7.81 శాతం నుంచి 7.37 శాతానికి తగ్గింది.2023 డిసెంబర్‌నాటికి ఫారెక్స్ రిజర్వుల్లో పుత్తడి వాటా 7.7 శాతానికి పెరిగింది. 2023లో అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం సగటు ధర 1,940 డాలర్లుగా ఉన్నది. 2022లో సగటు ధరకంటే ఇది 8 శాతం అధికం. అయినప్పటికీ ఇతర కేంద్ర బ్యాంక్‌ల్లా లాభాల స్వీకరణలో భాగంగా ఆర్బీఐ మాత్రం బంగారాన్ని విక్రయించలేదు.

# అప్పట్లో ఒకేసారి 20 ఫోన్‌లు వాడాను

## : సుందర్ పిచాయ్




**న్యూఢిల్లీ :** టటెక్ దిగ్గజాలు తమ దైనందిన జీవితంలో టెక్నాలజీని ఎలా వినియోగిస్తారనే దానిపై అందరిలో ఆసక్తి ఉంటుంది. గూగుల్, అల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన టెక్నాలజీ అలవాట్ల గురించి ఆసక్తికరమైన వివరాలు వెల్లడించారు. ఓసారి తాను వివిధ కార ణాల తో ఏకంగా 20కిపైగా ఫోన్లు వాడానని గుర్తుచేసుకున్నారు. ఈ రోజుల్లో చాలామంది వ్యక్తులు ఒక ఫోన్‌నే హ్యాండిల్ చేయలేని పరిస్థితుల్లో సుందర్ పిచాయ్ వెల్లడించిన వివరాలు ఆశ్చర్యానికి లోనుచేస్తాయి.గూగుల్ ఉత్పత్తులు విభిన్న డివైజ్‌లపై మెరుగ్గా పనిచేస్తున్నాయా అని పసిగట్టే క్రమ ంలో తన పనిలో భాగంగా సుందర్ పిచాయ్ ఇలా చేయాల్సి వచ్చింది. లేటెస్ట్ టెక్నాలజీపై ఎంత అప్‌టూడేట్‌గా సుందర్ పిచాయ్ ఉంటారో, వినూత్న పోకడలతో గూగుల్ ముందుకెళ్లడంపై ఆయ న ఎలా దృష్టిసారిస్తారనేది ఇది వెల్లడిస్తుంది. సుందర్ పిచాయ్ టెక్ అలవాట్లు కేవలం తన ఫోన్ కలెక్షన్స్ దగ్గరే ఆగిపోలేదు. తన పిల్లలు స్క్రీన్స్‌పై ఎంత సమయం గడుపుతారని ప్రశ్నించగా ఇది వ్యక్తిగత పరిమితులకు సంబంధించినదని బదులిచ్చారు.

## ఏనుగుల దాడిలో రైతుకు గాయాలు.. ఆస్పత్రికి తరలింపు



**అమరావతి :** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని పలు గ్రామాల్లో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. పంట పొలాలకు కాపాలాగా ఉన్న రైతుల పైన దాడి చేసి గాయపరిచాయి. శేషాచలం అడవుల నుంచి వచ్చిన ఏనుగులు చిన్న రామాపురం పంచాయతీ పరిధిలో ఉన్న యమాలపల్లి, కొండ్రెడ్డి కండ్రిగ గ్రామాల్లో మంగళవారం అర్ధరాత్రి దాటాక ఏగుగుల సమూహం పంట పొలాలపై విరుచుకుపడ్డాయి .
కాపలాగా ఉన్న రైత మనోహర్ రెడ్డిపైనా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడగా అటవీ శాఖ అధికారులు తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస ్తున్నారు. గత కొన్నిరోజులుగా ఏనుగుల గుంపు గ్రామాలు, పంటపొలాలపై దాడి చేస్తుండడం పట్ల గ్రామస్థులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖాధికారులు చర్యలు తీసుకుని ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## మరో నాలుగు రోజుల్లో పెండ్లి.. ఇంతలోనే పెండ్లి కొడుకు మృతి



**నిర్మల్ :** మరో నాలుగు రోజుల్లో ఆ ఇంట్లో పెండ్లి, బంధుగణంతో ఆ ఇంట సందడి నెల కొంది. పెండ్లి పనుల కోసం ఇంటిల్లిపాది నిమ గ్నమయ్యారు. ఇంతలోనే అనుకోని విషాదం నెలకొంది. ఆదివారం పెండ్లి చేసుకోవాల్సిన యువకుడు వినోద్ కుమార్ విద్యుదాఘాతంతో మృతి చెందాడు.ఈ విషాదకర సంఘటన నిర్మల్ జిల్లా కడెం మండలం చిన్నబెలా ్లపూర్లో బుధవారం చోటు చేసుకుంది. వినోద్ స్నానానికి వెళ్లిన సమయంలో గీజర్‌కు కరెంట్ షాక్ రావడంతో అక్కడికక్కడే మృతి చెందడు.
మంగళవాయిధ్యాలు మో గాల్సిన చావు డప్పు మోగాల్సి రావడంతో వరుడి తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

## చిరుతను చంపి.. తలకిందులుగా చెట్టుకు వేలాడదీసిన జనం



**లక్నో:** గ్రామంలో సంచరిస్తున్న చిరు తను గ్రామస్తులు పట్టుకున్నారు. ఆ తర్వాత ఆ చిరుతను చంపి తలకిం దులుగా చెట్టుకు వేలాడదీశారు. ఈ దారుణానికి సంబంధించిన వీడి యో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయి ్యంది. ఉత్తరప్రదేశ్‌లోని షామ్లీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కనియన్ గ్రామంలో తిరుగుతున్న చిరుతను మంగళవారం స్థానికులు బంధించారు. ఆపై ఆ చిరుతను చంపారు. తాడుతో కట్టి తలకిందులుగా చెట్టుకు వేలాడదీశారు.కాగా, ఈ విషయం తెలిసిన అటవీశాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చిరుత మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఆ చిరుతను ఎవరు చంపారు అన్నదానిపై దర్యాప్తు చేస్తున్నారు. దీనికి ముందు రోజు ఒక చిరుతను అటవీశాఖ సిబ్బంది బంధించారు.మరోవైపు చిరుతను చంపి తలకిందులుగా చెట్టుకు వేలాడదీసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. నెటిజన్లు దీనిపై మండిపడ్డారు. చిరుతను చంపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ సీట్లు ఖరారు..



**హైదరాబాద్ :** తెలంగాణ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ సీట్లు ఖరారు అయ్యాయి. రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్‌కు రాజ్యసభ సీట్లు ఖరారు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. మధ్యప్రదేశ్ నుంచి అశోక్ సింగ్, కర్ణాటక నుంచి అజయ్ మాకెన్, డాక్టర్ సయీద్ నసీర్ హుస్సేన్, జీసీ చంద్రశేఖర్‌కు అవకాశం కల్పించారు. వీరంతా రేపు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. కాంగ్రెస్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడే అనిల్ కుమార్ యాదవ్.

## శివసేన రాజ్యసభ అభ్యర్థిగా మిలింద్ దియోరా




**మహారాష్ట్ర :** మహారాష్ట్ర నుంచి రాజ్యసభ అభ్యర్థిగా మిలింద్ దియోరను బరిలో నిలపనున్నట్టు శివసేన బుధవారం ప్రకటించింది. నెల కిందట మిలింద్ దియోర కాంగ్రెస్‌ను వీడి శివసేన (షిండే)లో చేరిన విషయం తెలిసిందే.తన రాజకీయ ప్రయాణంలో కాంగ్రెస్ ప్రస్థానం ముగిసిన అధ్యాయమని అప్పట్లో మిలింద్ పేర్కొన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్,
శివసేన (యూబీటీ) మధ్య సీట్ల సర్దుబాటు చర్చల పట్ల మిలింద్ అసంతృప్తితో ఆ పార్టీని వీడి కాషాయ పార్టీలో చేరారని భావిస్తున్నారు.

# నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కోటయ్య

## ఎస్ ఐ ను సన్మానించిన ప్రజా ప్రతినిధులు



సామూహిక ఎన్నికల్లో ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా బుధవారం పొదిలి ఎస్సైగా కోటయ్య బాధ్యతలు చేపట్టడం జరిగింది. అయితే ప్రజా ప్రతినిధులు ఎస్సై కోటయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో కంబాలపాడు మాజీ సర్పంచ్, పొదిలి నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పి శ్రీనివాసులు, నగర పంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిన్న నరసింహులు, సచివాలయ కన్వీనర్ గుంటూరు నాగిరెడ్డి, వైసీపీ యువ నాయకులు బోనం బ్రహ్మ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ వాలంటరీలకు ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రశంసా పత్రాలు అందజేత : ఎంపీడీవో సత్యనారాయణ



**అద్దంకి :** అద్దంకి మండలం నుంచి ప్రతి సంవత్సరం వాలంటరీలకు అందించే ప్రోత్సాహంలో భాగంగా సేవ వజ్రా ఇద్దరూ, సేవ మిత్ర కు 5 మంది వాలంటరీలు ఎంపికైనట్లు ఎంపీడీవో జీవీ సత్యనారాయణ బుధవారం అద్దంకిలో మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలిపారు. గురువారం ఫిరంగిపురంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదగా వీరికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. మిగిలిన 250 మందికి సేవ రత్న అవార్డులు అందజేయడం జరుగుతుందని సత్యనారాయణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమం అనంతరం మండలంలో షెడ్యూల్ ప్రకారం ప్రోత్సాహాలు అందజేసే కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీవో చెప్పారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం అన్నా రాంబాబు ఆర్థిక సహాయం



**తర్లుపాడు: :** మండలం లోని పోతలపాడు ఎస్సీ కాలనీలో షార్ట్ సర్క్యూట్ తో రాచేటి కిషోర్ అనే వ్యక్తి ఇళ్లు దగ్ధం అవ్వడంతో విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే మార్కాపురం వైసిపి ఇన్చార్జ్ అన్నా రాంబాబు బుధవారం 20వేల రూపాయలు బాధితులకు అందజేయడం జరిగింది. అయితే బాధితులు రాచేటి కిషోర్ ఎమ్మెల్యే మార్కాపురం వైసిపి ఇన్చార్జ్ అన్నా రాంబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజలందరూ ఉపాధి హామీ పనిని వినియోగించుకోవాలి : ఏపీవో గాయత్రీ లక్ష్మి



**అద్దంకి :** అద్దంకి మండలంలోని ప్రజలందరూ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎపిఓ గాయత్రి లక్ష్మి బుధవారం అద్దంకిలో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలియచేశారు. కొలతల ప్రకారం పని చేస్తే రోజుకి సరాసరి 272 కూలీ పడుతుందని ఆమె చెప్పారు. 100 రోజుల పని దినాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని గాయత్రి లక్ష్మి సూచించారు. ప్రస్తుతం ఎంఎంఎస్ విధానం అమలులో ఉన్నందున పనిచేస్తేనే సమాన పనికి సమాన వేతనం పడుతుందని ఆయన తెలియజేశారు.

# ఈనెల 17న తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



**అద్దంకి :** అద్దంకి మండలం అద్దంకి పట్టణంలో అద్దంకి ఎంప్లాయిస్ జేఏసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలు చేయాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అద్దంకి జేఏసీ అధ్యక్షులు కిరణ్ కుమార్ పాల్గొని నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. స్థానిక తాసిల్దార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉద్యోగస్తులతో మాట్లాడి వారికి నల్ల బ్యాడ్జీలు అందజేశారు. అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17వ తేదీన తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఆయా శాఖలో పనిచేసే ఉద్యోగస్తులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలో పనిచేసే ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా శ్రీ పంచమి వేడుకలు





**ఉలవపాడు :** జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నాడు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి అధ్యక్షతన శ్రీ పంచమి వేడుకలు నిర్వహించారు. కళాశాల ఆవరణంలో ఎర్రజొన్న సుబ్బారావు రికార్డ్ అసిస్టెంట్ రిటైర్డ్ నెలకొల్పిన సరస్వతి దేవి విగ్రహం కు విద్యార్థిని విద్యార్థులు భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ చదువుల తల్లి సరస్వతి దేవిని పూజించారు. ఈ కార్యక్రమంలోకళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ సబ్ స్టేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**కనిగిరి :** కనిగిరి పట్టణ ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం పట్టణంలోని అర్బన్ కాలనీ లోని నూతనంగా నిర్మాణంలో ఉన్నటువంటి విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట పట్టణంలో విద్యుత్ సమస్య లేకుండా ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.ప్రస్తుతం ప్రజలు ఎక్కువుగా విద్యుత్ వినియోగిస్తున్న దృష్ట్యా త్వరిత గతిన నూతనంగా నిర్మాణంలో ఉన్నటువంటి విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ రమేష్ బాబు కిరణ్ కుమార్ మన్సూర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అన్నాను కలిసిన... మురారీ, ఉత్తమ్



**మార్కాపురం :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తర్లుపాడు మండల కన్వినర్ మురారి వెంకటే శ్వర్లు , 11 వ బ్లాక్ ఇంచార్జ్ ఉత్తమ్ కుమార్ బుధవారం గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ని మర్యాద పూర్వకంగా కలిశారు. మార్కాపురం జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో వారు కలిసి ఎమ్మెల్యే అన్నా ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ తర్లుపాడు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడిగా, ఎస్సీ సామాజిక వర్గంలో బలమైన నాయకుడుగా ఉన్న మురారి వెంకటేశ్వర్లు, అలాగే మార్కాపురం పట్టణంలో 11 వ బ్లాక్ ఇంచార్జ్ ,యువ నాయకుడు ఉత్తమ్ కుమార్ ను రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి మీ అందరి సహకారం అందించాలని ఎమ్మెల్యే అన్నా వారిని కోరారు. ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిష్ట మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించిన వైసీపీ ఇన్చార్జి :దద్దాల

**కనిగిరి :** మార్చి 23వ తేదీ శ్రీ గాయత్రీ దేవి సమేత విశ్వకర్మ శ్రీ గణపతి విశ్వేశ్వర శివలింగం అన్నపూర్ణాదేవి నందీశ్వర నాగేంద్ర స్వామి శిఖర కళాశాల ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను కనిగిరి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ నాయకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. అలానే ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిష్ట మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ 50వేల రూపాయల విరాళంగా అందజేశారు. అలానే వాటర్ కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి 20వేల రూపాయలు, చింతం శీను 20 వేల రూపాయల విరాళాలని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యరావు, ఆప్షన్స్ సభ్యులు చింతం శీను, గూడూరు లింకన్, కౌన్సిలర్లు సుజాత,ఏడుకొండలు, కనిగిరి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రాచగుండ్ల బాల బ్రహ్మాచారి, పదిరి ఆదినారాయణ, విశ్వనాథ చారి, శ్రీనివాసాచారి, ప్రకాష్ రావు, ఈశ్వర చారి,శేఖర్, పులుగోటి వెంకటేశ్వర్లు, ఆకుమల్ల బ్రహ్మం, ప్రతిపాటి బాల రంగాచారి, వేణుగోపాల చారి,విశ్వబ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు



# పేద ప్రజల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం : మున్సిపల్ చైర్మన్





**కనిగిరి :** రాష్ట్రంలో పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు ఉచితంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.బుధవారం కనిగిరి పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలోని కనిగిరి ప్రభుత్వ బాలుర పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండోదశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రవేశపెట్టారని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ఎక్కువమంది ప్రజలకు ఉచితంగా సేవలు అందించేందుకు రెండవ దశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్నికి సీఎం జగన్ మోహన్ రెడ్డి నాంది పలికారని అయన కొనియాడారు. మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి రూపకల్పన చేసి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తే నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 4 అడుగుల ముందుకు వేసి ఫ్యామిలీ డాక్టర్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.వైద్యాధికారి డాక్టర్ ఫణి మాట్లాడుతూ పేద ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్షరెండవ దశ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ ప్రారంభించడం జరిగిందన్నారు.వైద్య శిబిరంలో అన్ని వ్యాధులకు ఉచిత చికిత్సఅందించి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు కనుక పట్టణంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 160 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా 50 మందికి రక్త పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్య రావు వైద్య అధికారులు డాక్టర్స్ ఫణి కుమార్ డాక్టర్ సృజన వార్డ్ కౌన్సిలర్ దేవరాజు,శ్రీరామ్ సతీష్, కనిగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఎస్ ఎన్ రసూల్, మన్సూర్ ఆరోగ్య సిబ్బంది సచివాలయ సిబ్బంది వార్డు వాలంటరీ లు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వెన్న వారి పుష్పాలంకరణ లో పాల్గొన్న... దుగ్గెంపూడి



**మార్కాపురం :** మండలం లోని ఇడుపూర్ గ్రామంలో వెన్న వారి పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఆయనతోపాటు మండల పార్టీ ఉపాధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఒద్దుల లక్ష్మిరెడ్డి, గుండం చర్ల గ్రామ పార్టీ సీనియర్ నాయకులు ఇండ్ల భాస్కర్ రెడ్డి, మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమం లో పాల్గొన్న : యువ నాయకుడు





**పొదిలి :** మండలంలోనికందుల విగ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో పొదిలి పట్టణం లో 3 వ వార్డ్ లో "భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించారు. మహిళలు హారతులు ఇవ్వగా మండల నాయకులు కార్యకర్తలు యువ నాయకుడికి ఘనంగా పూలదండలు, శాలువాలతో సత్కరించి బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ" కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. యువ నాయకుడు కందుల విగ్నేశ్వర్ రెడ్డిఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర రెడ్డి మాట్లాడుతూ నలభై సంవత్సరాలు విలువలతో కూడిన రాజకీయాలకు పెట్టిందే పేరు చంద్రబాబు నాయుడు అని ఆయన ప్రజలకు వివరించారు. అంతేకాకుండాఅక్రమంగా కేసులో ఇరికించి చంద్రబాబునాయుడు ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం త్వరలో పతనం అవుతుందని ఆయన అన్నారు. భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు

# ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికై అర్బన్ - సోమయ్య స్పెషల్ డ్రైవ్



**గిద్దలూరు : :** పట్టణంలోని కుమ్మరామకట్ట సెంటర్ , రైల్వే స్టేషన్ , వైఎస్ఆర్ సర్కిల్ , ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై గిద్దలూరు %ూ% సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.సోమయ్య తన సిబ్బందితో కలిసి పట్టణంలో పర్యటించి రోడ్డుపై వాహనాలు నిలపరాదని హెచ్చరించారు.వ్యాపార సంస్థల ఎదుట ట్రాఫిక్ సమస్య సృష్టించేలాగా వాహనాలను నిలపరాదని అన్నారు.పోలీసుల సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సహకరించాలని అన్నారు.

## నెట్స్‌లో వరుసగా రెండుసార్లు ఔటైన రోహిత్ శర్మ



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇప్పటి వరకు పెద్దగా రాణించలేదు. తొలి టెస్టులో అతను ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 24, సెకండ్ ఇన్నింగ్స్‌లో 39 రన్స్ స్కోర్ చేశాడు. ఇక వైజాగ్‌లో జరిగిన రెండో టెస్టులోనూ అతను స్వల్ప స్కోర్లకే నిష్క్రమించాడు. ఆ టెస్టులో అత ను తొలి ఇన్నింగ్స్‌లో 14, రెండవ ఇన్నింగ్స్‌లో 13 రన్స్ మాత్రమే చేశాడు.రేపటి నుంచి ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్‌లో మూడవ టెస్టు మ్యాచ్ జరగనున్నది. అయితే ప్రస్తుతం రోహిత్ బ్యాటింగ్‌లో కొంత తడబడుతున్నట్లు తెలుస్తోంది. రాజ్‌కోట్‌లో ప్రాక్టీస సమయంలో ఓ అనామక బౌలర్ చేతిలో రోహిత్ రెండు సార్లు ఔటైనట్లు తెలుస్తోంది. ఓ స్థానిక బౌలర్ వేసిన బౌలింగ్‌లో రోహిత్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఇక ఆ తర్వాత బంతికే అతను స్లిప్స్‌కు క్యాచ్ ఇచ్చాడు.ప్రాక్టీసు సెషన్‌లో ఇబ్బందిపడ్డ రోహిత్.. రేపు ప్రారంభం అయ్యే మూడవ టెస్టులో ఎలా ఆడుతాడన్నదే ఆసక్తిగా మారింది. నెట్ బౌలర్‌ను ఎదుర్కొవడంలో ఇబ్బందిపడ్డ అతను రేపటి మ్యాచ్‌లో ఇన్నింగ్స్‌ను ఎలా ఆరంభిస్తాడో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.విరాట్, రాహుల్, శ్రేయాస్‌లు ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్న కారణంగా.. సర్ఫరాజ్, పటిదార్‌లకు ఛాన్సు వచ్చే అవకాశాలు ఉన్నాయి. వికెట్ కీపర్‌గా కేఎస్ భరత్ స్థానంలో ధ్రువ్ జురెల్‌ను తీసుకునే అవకాశం ఉంది.

## మీ భార్యను ప్రేమిస్తున్నానని అభిమాని కామెంట్.. ప్యాట్ కమ్మిన్స్ ఇచ్చిన రిప్లై అదిరింది



**సిడ్నీ:** ఆస్ట్రేలియా క్రికెటర్ ప్యాట్ కమ్మిన్స్ తన సోషల్ మీడియా అకౌంట్‌లో ఓ అభిమానికి ఇచ్చి న రిప్లై అందర్నీ నవ్విస్తున్నది. వా లెంటైన్స్ డే సందర్భంగా కమ్మిన్స్ తన భార్య బెక్కి గురించి ఓ పోస్టు చేశారు. సముద్రం వద్ద సర్ఫింగ్ చేస్తున్న ఫోటోను పోస్టు చేసిన అతను భార్య బెక్కికి వాలెంటైన్స్ డే విషెస్ చెప్పాడు. ఆ ఫోటోకు ఓ కామెంట్ కూడా జోడించాడు. సూపర్ మామ్, భార్య, నా వాలెంటైన్, సర్ఫర్ అంటూ ఆ పోస్టులో ప్యాట్ కమ్మిన్స్ తెలిపాడు. ఆమెకు హ్యాపీ వాలెంటైన్స్ డే చెబుతున్నట్లు వెల్లడించారు.అయితే ఆ పోస్టు చేసిన కొద్ది సేపటికే ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యింది. అతని అబిమానులు కామెంట్లతో హోరెత్తించారు.


అయితే ఓ ఫ్యాన్ చేసిన కామెంట్ .. క్రికెటర్‌లో ఉన్న చమత్కారాన్ని బయటపెట్టింది. అతను సమయస్ఫూర్తితో ఇచ్చిన రిప్లై అందర్నీ ఆకట్టు కుంటున్నది. నేను భారతీయుడిని అని, నీ భార్యను ప్రేమిస్తున్నానని ఓ వ్యక్తి ఆ ఫోటోకు కామె ంట్ చేశారు. ప్యాట్ కమ్మిన్స్ ఆ వ్యక్తికి రిప్లై ఇస్తూ.. ఈ విషయాన్ని తన భార్యకు చేరవే యనున్నట్లు చెప్పారు. ప్యాట్ కమ్మిన్స్ తన సమాధానంతో అభిమానికి ఇచ్చిన జలక్‌కు అందరూ ఎంజాయ్ చేస్తున్నారు.

## ఇవాళ హైదరాబాద్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..!



గడిచిన వారం రోజుల నుంచి దేశంలో బంగారం ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. అయితే స్వల్పంగా మాత్రమే ఈ తగ్గుదల ఉంది. అదే ట్రెండ్ రాష్ట్రంలోనూ కనబడుతోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.62,380 పలుకుతోంది. అదేవిధంగా 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.57,590గా ఉన్నది. నిన్నటితో పోల్చితే 10 గ్రాముల బంగారంపై కేవలం రూ.10 తగ్గుదల కనిపిస్తోంది.ఇక వెండి ధరలు కూడా గత కొన్ని రోజుల నుంచి రోజూ స్వల్పంగా తగ్గుతూ వస్తున్నాయి. ఇవాళ హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.76,900 పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లలో కూడా బంగారం, వెండి ధరల్లో స్వల్ప తగ్గుదల ఉండటంతో.. హైదరాబాద్‌లో కూడా అదే ప్రభావం కనబడుతోంది.

## నష్టాలతో మొదలై.. చివరికి లాభాల్లోకి..! 267 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్..!



దేశీయ బెంచ్ మార్క్ సూచీలు బుధవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల పవనాల నేపథ్యం మార్కెట్లు నష్టాల్లో కొనసాగాయి. పలు బ్యాంకులకు చెందిన షేర్లు కొనుగోళ్లు భారీగా జరుగడంతో సెన్సెక్స్ చివరకు కోలుకొని లాభాల్లో ముగిసింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఇవాళ 71,035.25 పాయింట్లతో నష్టాల్లో ప్రారంభమైంది. ఒక దశలో 70,809.84 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. చివరి సెషన్‌లో 71,938.59 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 267.64 పాయింట్ల లాభంతో 71,822.83 వద్ద స్థిరపడింది.నిఫ్టీ సైతం 96.70 పెరిగి 21,840 వద్ద ముగిసింది. 1,948 షేర్లు పురోగమించగా.. 1,361 షేర్లు పతన మయ్యాయి. మరో 73 షేర్లు మారలేదు. నిఫ్టీలో బీపీసీఎల్, ఎస్‌బీఐ, కోల్ ఇండియా, ఒఎన్‌జీసీ, యాక్సిస్ బ్యాంక్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. టెక్ మహీంద్రా, సిప్లా, సన్ ఫార్మా, టీసీఎస్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ నష్టపోయాయి. సెక్టోరల్‌లో పీఎస్‌యూ బ్యాంక్, ఆయిల్, గ్యాస్ సూ చీలు ఒక్కొక్కటి 3శాతం పెరిగాయి. ఆటో, బ్యాంక్, ఎఫ్ఎంసీజీ, క్యాపిటల్ గూడ్స్, మెటల్, పవర్, రియల్టీ ఒక్కొక్కటి 1.2 శాతం దాకా పెరిగాయి. మరోవైపు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మా సూచీలు ఒక్కోశాతం చొప్పున క్షీణించాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక శాతం చొప్పున పెరిగాయి.

## ఎంఎఫ్‌ల్లో 10 రాష్ట్రాల వాటా 87%



**న్యూఢిల్లీ :** దేశీయ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తుల్లో (ఏయూఎం) టాప్-10 రాష్ట్రాల వాటా 87 శా తం ఉన్నట్టు ఇక్రా అనలిటిక్స్ విడుదల చేసిన రిపోర్ట్ వెల్లడించింది. 2024 జనవ రిలో టాప్-5 రాష్ట్రాలైన మహారాష్ట్ర, న్యూఢిల్లీ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్‌లు నుంచి ఫండ్స్‌లో మదుపరులు చేసిన పెట్టుబడులు 68.46 శాతమని, 2023 జనవరితో పోలిస్తే 69.43 శాతం నుంచి స్వల్పంగా తగ్గినట్టు ఇక్రా తెలిపింది.పరిశ్రమ నిర్వహణలోని మొత్తం ఆస్తులు రూ.52.89 లక్షల కోట్లుకాగా, మహారాష్ట్ర రూ.21.69 లక్షల కోట్లతో అగ్రస్థానంలో ఉంది. మహారాష్ట్రలో ఎంఎఫ్‌ల్లో తలసరి పెట్టుబడి రూ.1,69,300 ఉండగా, మణిపూర్‌లో అన్నింటికంటే కనిష్ఠంగా రూ.3,270 మాత్రమేనని ఇక్రా అనలిటిక్స్ మార్కెట్స్ డేటా హెడ్ అశ్విని కుమార్ చెప్పారు.

అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు (ఏఎంసీలు) చిన్న నగరాలు సైతం శాఖల్ని తెరిస్తే పెట్టుబడులు పెరుగుతాయన్నారు. ఉదాహరణకు మహారాష్ట్రలో 246 ఏంఎసీ శాఖలు ఉండగా, మణిపూర్‌లో ఒకటి మాత్రమే ఉన్నదన్నారు.

# చైనాను చిత్తుచేసిన భారత్..

## ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ క్వార్టర్స్‌కు అర్హత

మలేషియా వేదికగా జరుగుతున్న బ్యాడ్మింటన్ ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల జట్టు క్వార్టర్స్ పోరుకు అర్హత సాధించింది. అత్యంత కఠిన ప్రత్యర్థి అయిన చైనాను ఓడించిన భారత మహిళల జట్టు క్వార్టర్స్ ఫైనల్స్‌కు చేరుకుంది. భారత్ 3-2 తేడాతో చైనా గండాన్ని దాటింది. గాయం కారణంగా సుమారు నాలుగు నెలల తర్వాత రాకెట్ పట్టిన తెలుగమ్మాయి పీవీ సింధు.. స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ ఇచ్చింది. సింధుతో పాటు అన్మోల్ ఖర్బ్ అద్భుత పోరాటంతో భారత్ క్వార్టర్స్‌కు అర్హత సాధించింది.మూడు సింగిల్స్ మ్యాచ్‌లు, రెండు డబుల్స్ మ్యాచ్‌లు ఉన్న ఈ పోరులో భాగంగా మొదటి సింగిల్స్ మ్యాచ్‌లో సింధు.. 21-17, 21-15 తేడాతో హాన్ యూ ను ఓడించి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని తెచ్చిపెట్టింది. అయితే ఉమెన్స్ డబుల్స్‌లో చైనా ద్వయం లు షెంగ్ షు తాన్ నింగ్.. 21-19, 21-16 తేడాతో భారత జోడీ తనీషా కాస్ట్రో, అశ్విని పొన్నప్పలను ఓడించి స్కోరును 1-1 తో సమం చేసింది.రెండో సింగిల్స్ పోరులో వాంగ్ జి యి.. 21-13, 21-15 తేడాతో అష్మిత చలియాను ఓడించడంతో చైనా 2-1 ఆధిక్యాన్ని దక్కించుకుంది. మరో డబుల్స్ మ్యాచ్‌లో భారత జోడీ త్రీసా జోలీ %--% గాయత్రి గోపీచంద్.. 10-21, 21-18, 21-17 తేడాతో చైనా జంట లి యి జింగ్ లు జు మిన్‌లపై విజయం సాధించి స్కోరును 2-2తో సమం చేశారు.ఈ క్రమంలో అత్యంత కీలకమైన ఆఖరి పోరులో పదిహేడేళ్ల భారత క్రీడాకారిణి అన్మోల్ ఖర్బ్.. 22-20, 14-21, 21-18 తేడాతో వు లు యు ను ఓడించడంతో భారత్ 3-2 ఆధిక్యం దక్కించుకుని క్వార్టర్స్‌కు చేరుకుంది. 472వ ర్యాంకర్ అయిన అన్మోల్.. 149వ చైనా ర్యాంకర్‌పై తాడో పేడో తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో



అత్యద్భుతంగా పోరాడి భారత్ క్వార్టర్స్ చేరడంలో కీలకపాత్ర పోషించింది.

# మూడో టెస్టుకు తుది జట్టును ప్రకటించిన ఇంగ్లండ్..

## ఇద్దరు పేసర్లతో బరిలోకి స్టోక్స్ సేన..

భారత పర్యటనలో ఉన్న ఇంగ్లండ్ స్వల్ప విరామం తర్వాత భారత్‌తో మూడో టెస్టుకు సిద్ధమైంది. రేపటి (ఫిబ్రవరి 15) నుంచి రాజ్‌కోట్ (సౌరాష్ట్ర) వేదికగా జరగనున్న మూడో టెస్టుకు బరిలోకి దిగబోయే తుది జట్టును ప్రకటించింది. ఇంగ్లండ్ సారథి బెన్ స్టోక్స్‌కు వందో టెస్టుగా బరిలోకి దిగబోతున్న ఈ టెస్టులో ఇంగ్లండ్.. ఇద్దరు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగుతోంది. వైజాగ్ టెస్టులో అరంగేట్రం చేసిన యువ స్పిన్నర్ షోయబ్ బషీర్.. మూడో టెస్టులో బెంచ్‌కే పరిమితమయ్యాడు. అతడి స్థానంలో ఇంగ్లండ్.. పేసర్ మార్క్‌వుడ్‌ను తుదిజట్టులోకి తీసుకుంది.ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా హైదరాబాద్ టెస్టును ఇంగ్లండ్ నెగ్గగా వైజాగ్ టెస్టులో భారత్ జయకేతనం ఎగురవేసింది. రాజ్‌కోట్ వేదికగా జరుగబోయే మూడో టెస్టు ఇరు జట్లకూ కీలకం కానున్నది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్.. గత రెండు టెస్టుల మాదిరిగా ముగ్గురు స్పిన్నర్లు, ఒక పేసర్‌తో కాకుండా 2ం2 ఫార్ములాతో బరిలోకి దిగబోతుండటం గమనార్హం. రాజ్‌కోట్ పిచ్ కూడా బ్యాటింగ్ ఫ్రెండ్లీ అని వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో ఇంగ్లండ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టెస్టులో తొలి మూడు రోజులు బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్ ఆఖరి రెండు రోజుల్లో మాత్రం స్పిన్‌కు అనుకూలించే అవకాశాలు మెండుగా ఉంటాయి. వైజాగ్ టెస్టులో కూడా తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. వైజాగ్ టెస్టులో అరంగేట్రం చేసిన బషీర్.. రెండు ఇన్నింగ్స్‌లలో నాలుగు వికెట్లు తీశాడు.రాజ్‌కోట్ టెస్టుకు ఇంగ్లండ్ తుది జట్టు: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, జానీ బెయిర్ స్టో,



బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్, రెహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, మార్క్ వుడ్, జేమ్స్ అండర్సన్

# ప్రాక్టీస్.. ప్రాక్టీస్ భారత్,

## ఇంగ్లండ్ మూడో టెస్టు మ్యాచ్‌కు రాజ్‌కోట్ సిద్ధమైంది

ఇంగ్లండ్‌తో మూడో టెస్టుకు భారత్ సర్వ సన్నద్ధమవుతున్నది. ఐదు మ్యాచ్‌ల సుదీర్ఘ టెస్టు సిరీస్‌లో చెరో మ్యాచ్ గెలిచిన నేపథ్యంలో రాజ్‌కోట్ టెస్టు కీలకం కానుంది. విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ లాంటి స్టార్ క్రికెటర్ల గైర్హాజరీలో యువ క్రికెటర్లు ధృవ్ జురెల్, సర్ఫరాజ్‌ఖాన్ అరంగేట్రం అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. దేశవాళీ టోర్నీల్లో టన్నుల కొద్ది పరుగులు కొల్లగొడుతున్న ఈ యువ బ్యాటర్లు ఇంగ్లండ్‌పై దుమ్మురేపాలని చూస్తున్నారు. అన్నీ కలిసి వస్తే..రాజ్‌కోట్ టెస్టులో యువ క్రికెటర్ల అరంగేట్రానికి తలుపులు తెరుచుకోవచ్చు. మరోవైపు ఇంగ్లండ్..బజ్‌బాల్ వ్యూహంతో టీమ్ఇండియాను ఇబ్బంది పెట్టేందుకు అడుగులు వేస్తున్నది.రాజ్‌కోట్: భారత్, ఇంగ్లండ్ మూడో టెస్టు మ్యాచ్‌కు రాజ్‌కోట్ సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో చెరో మ్యాచ్ గెలిచి సిరీస్ 1-1తో సమంగా ఉన్న నేపథ్యంలో మిగిలిన మూడు మ్యాచ్‌లు కీలకంగా మారనున్నాయి. విశాఖపట్నం టెస్టు తర్వాత దొరికిన విశ్రాంతిని తమకు అనుకూలంగా మలుచుకున్న ఇరు జట్ల క్రికెటర్లు మంగళవారం నుంచి ప్రాక్టీస్‌లో మునిగి తేలారు. ఎలాగైనా ఆధిక్యం సాధించాలన్న పట్టుదలతో కనిపిస్తున్న భారత్, ఇంగ్లండ్ అందుకు తగ్గట్లు పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతునా



న్నయి. పిచ్ స్పిన్‌కు అనుకూలించే అవకాశమున్న నేపథ్యంలో మరోమారు ఆసక్తిపోరుకు ఆస్కారముంది. సొంతగడ్డపై తమదే పైచేయి అనుకున్న టీమ్ఇండియాకు ఇంగ్లండ్ బజ్‌బాల్ వ్యూహంతో దీటైన పోటీనిస్తున్నది. దీనికి తోడు స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ లేకపోవడం టీమ్ఇండియాను ఇబ్బందులకు గురి చేస్తున్నది.దీంతో దేశవాళీ టోర్నీల్లో నిలకడగా రాణిస్తున్న రజత్ పాటి దార్, సర్ఫరాజ్‌ఖాన్, ధృవ్ జురెల్, దేవదత్ పడిక్కల్ లాంటి యువ క్రికెటర్లు అవకాశం ఎదురుచూస్తున్నారు. సీనియర్ల గైర్హాజరీలో సత్తాచాటేందుకు తహతహలాడుతున్నారు. ఇప్పటికే విశాఖ టెస్టు ద్వారా రజత్ పాటిదార్ అరంగేట్రం చేయగా, రాజ్‌కోట్ టెస్టులో ధృవ్ జురేల్, సర్ఫరాజ్‌ఖాన్ తుది జట్టులోకి వచ్చే అవకాశముంది. దీంతో జట్టు అనుభవజ్ఞులైన రోహిత్‌శర్మ, బుమ్రా, జడేజాతో కలిసి యువ క్రికెటర్లు బరిలోకి దిగనున్నారు. మంగళవారం ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌కు శుభ్‌మన్ గిల్ హాజరుకాలేదు. విశాఖ టెస్టులో గాయపడ్డ గిల్..ఇంకా పూర్తిగా కోలుకోలేదని తెలిసింది.ఇదిలా ఉంటే జట్టులో చోటు ఆశిస్తున్న ధృవ్ జురెల్, సర్ఫరాజ్ చాలాసేపు మైదానంలో గడిపారు. స్లిప్‌లో క్యాచ్‌లు ప్రాక్టీస్ చేయడంతో పాటు సుదీర్ఘంగా నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తూ కనిపించారు. మరోవైపు మైదానంలోకి వచ్చి రావడంతోనే కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో కలిసి కెప్టెన్ రోహిత్‌శర్మ పిచ్‌ను సమగ్రంగా పరిశీలించాడు. మ్యాచ్‌కు మరో రోజే మిగిలున్న నేపథ్యంలో పిచ్ స్పిన్‌కు సహకరిస్తుందా లేక బ్యాటింగ్‌కు ఆ అన్నదానిపై కోచ్‌తో కలిసి రోహిత్ సమాలోచనలు చేశాడు. ఆ తర్వాత క్యాచింగ్ ప్రాక్టీస్‌తో పాటు బ్యాటింగ్ చేశాడు. వైస్ కెప్టెన్ బుమ్రా మంగళవారం జట్టుతో చేరాడు. గాయం నుంచి కోలు కుంటున్న ఆల్‌రౌండర్ జడేజా..తుది జట్టులోకి వస్తాడా అన్నది ప్రశ్నగా మారింది. పిచ్‌పై పూర్తి అవగాహన ఉన్న ఈ లోకల్ బాయ్ చేరికతో టీమ్ఇండియాకు మరింత బలం చేకూరనుంది.

# గోల్డ్ ఈటీఎఫ్‌లు ఆకర్షణీయం

**న్యూఢిల్లీ :** గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు) జనవరి నెలల్లో భారీ మొత్తంలో పెట్టుబడుల్ని ఆకర్షించాయి. 2024 జనవరి నెలలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో మదుపుదారులు ఒక్కసారిగా రూ.657 కోట్లు ఇన్వెస్ట్‌చేసినట్టు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫి) తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అంతక్రితం 2023 డిసెంబర్‌లో ఈ పెట్టుబడులు రూ. 88.3 కోట్లే. ద్రవ్యోల్బణం పెరుగుదల, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నడుమ సురక్షిత పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకుంటున్నారని విశ్లేషకులు తెలిపారు.జనవరిలో జరిగిన పెట్టుబడులతో గోల్డ్ ఫండ్స్ నిర్వహించే ఆస్తుల విలువ డిసెంబర్‌తో పోలిస్తే రూ. 27,336 కోట్ల నుంచి రూ.27,778 కోట్లకు చేరాయి. 2023 డిసెంబర్ తొలినాళ్లలో ప్రపంచ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 2,100 డాలర్లస్థాయిని దాటిన తర్వాత క్రమేపీ తగ్గుతూ వస్తున్నది. రూపాయిల్లో బంగారం గత ఏడాదికాలంగా మంచి రాబడులే ఇచ్చినప్పటికీ, ఈక్విటీలతో పోలిస్తే తక్కువేనని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్



ఇండియా అనలిస్ట్ మెల్విన్ శాంటారిటా చెప్పారు. ఈ నేపథ్యంలో వడ్డీ రేట్లు తగ్గుముఖంపడితే బంగారం జోరుగా పెరుగుతుందన్న అంచనాలతో కొంతమంది ఇన్వెస్టర్లు గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడికి మొగ్గుచూపుతున్నారని వివరించారు. 2023 మొత్తం సంవత్సరంలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ.2,920 కోట్ల నిధులు తరలివచ్చాయి. 2022లో వచ్చిన పెట్టుబడులకంటే రూ.459 కోట్లు అధికంగా ఆకర్షించాయి.గోల్డ్ ఈటీఎఫ్‌లు అంటే..గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో యూనిట్ల రూపంలో ఇన్వెస్టర్లు మదుపు చేసే నిధుల్ని ఆ ఈటీఎఫ్‌లు తిరిగి బులియన్ మార్కెట్లో బంగారాన్ని కొని వాల్ట్‌ల్లో నిల్వ చేస్తాయి. ఈ యూనిట్లను డిజిటల్ రూపంలో ఇన్వెస్టర్ల డీమ్యాట్ ఖాతాల్లో జమచేస్తారు. లేదా కోరుకున్నవారికి పత్రంగా అందిస్తారు. ఒక యూనిట్ గోల్డ్ ఈటీఎఫ్ ఒక గ్రాము పూర్తి స్వచ్ఛతగల బంగారానికి సమానం. దేశంలో భౌతిక బంగారం ధర ఆధారంగా గోల్డ్ ఈటీఎఫ్ ట్రేడవుతుంది. ఎప్పుడు కావాలంటే ఆ సమయంలో వీటిని విక్రయించుకోవచ్చు.600 దిగిన పసిడి ధరఅమెరికా ద్రవ్యోల్బణం అంచనాల్ని మించి పెరిగిందన్న వార్తలతో ప్రపంచ మార్కెట్లో పుత్తడి ధర హఠాత్తుగా పతనమయ్యింది. మంగళవారం రాత్రి కడపటి సమాచారం అందేసరికి స్పాట్ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 28 డాలర్ల మేర క్షీణించి 1,993 డాలర్ల వద్దకు పడిపోయింది.

# రాజమౌళి మహేష్ సినిమాకు టెక్నికల్ టీమ్ రెడీ.. షూటింగ్ ఎప్పుడంటే.?

ఆర్ఆర్ఆర్‌తో తెలుగు సినిమా రేంజ్‌ను ఆస్కార్ వరకు తీసుకెళ్లాడు టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ఇక ఈ సినిమా అనంతరం రాజమౌళి సినిమా ఎప్పుడు ఉంటుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ హీరో మహేశ్‌బాబు సినిమా చేయనున్నట్లు రాజమౌళి ప్రకటించాడు. ఎస్ఎస్ఎంబీ 29గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ఉంటుందని రాజమౌళి అప్పట్లో వెల్లడించాడు. అయితే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు స్టార్ట్ కాబోతుందనే దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు జక్కన్న. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి పనిచేసే సాంకేతిక నిపుణుల వివరాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌కు వి.విజయేంద్ర ప్రసాద్ కథను అందిస్తుండగా.. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం, పి.ఎస్.వినోద్ సినిమాటోగ్రఫీ.. వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్‌గా ఆర్.సి.కమల్ కణ్ణన్, ప్రొడక్షన్ డిజైనర్‌గా మోహన్ బింగి, ఎడిటర్‌గా తమ్మిరాజు, కాస్ట్యూమ్ డిజైనర్ స్టైలిస్ట్‌గా రమా రాజమౌళి పని చేయనున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

వచ్చే నెలలో మూవీ కూడా లాంచ్ అవ్వనున్నట్లు తెలుస్తుంది. యాక్షన్ అడ్వెంచరస్‌గా ఈ సినిమా ఉండబోతుండగా.. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం స్క్రిప్ట్ దశలో ఉంది. దాదాపు 1000 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కనున్నట్లు సమాచారం. మరో వైపు సినిమా కోసం తన లుక్‌ను కూడా మార్చుకున్నారు మహేశ్ బాబు. ఇండోనేషియాకు చెం దిన హీరోయిన్ చెల్సియా ఎలిజబెత్



ఇస్లాన్ ఇందులో హీరోయిన్‌గా నటించే అవకాశాలున్నాయని సమాచారం.



# తండ్రీకొడుకుల సెంటిమెంట్‌తో ధనరాజ్ 'రామం రాఘవం'..

## గ్లింప్స్ వచ్చేది ఆరోజే.!

కోలీవుడ్ దర్శకుడు, నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'రామం రాఘవం' ఈ సినిమాతో టాలీవుడ్ నటుడు ధనరాజ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్ పై ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వీ పొలవరపు నిర్మిస్తున్నాడు. తండ్రీకొడుకుల సెంటిమెంట్ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటకే ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ గ్లింప్స్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ గ్లింప్స్‌ను ప్రేమికుల రోజు కానుకగా రేపు ఉదయం 11.11 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. మోక్ష, హరీష్ ఉత్తమన్, సత్య పృధ్వి, శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీను, ప్రమోదిని, రాకెట్ రాఘవ, రచ్చ రవి, ఇంటూరి వాసు, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి విమానం చిత్ర దర్శకుడు శివ ప్రసాద్ యానాల కథ ను సమకూర్చగా అరుణ్ చిలువేరు సంగీతం అందిస్తున్నాడు, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. దుర్గా ప్రసాద్ ఈ సినిమాకు కెమెరామెన్. హైదరాబాద్, చెన్నై, అమలాపురం, రాజమండ్రి, రాజోలు, పరిసర ప్రాంతాల్లో శరవేగంగా షూటింగ్




జరుపుకుంటున్న 'రామం రాఘవం' తమిళ తెలుగు భాషలలో ఒకేసారి విడుదల కానుంది.

# జపాన్‌లో అమీర్ ఖాన్ కొడుకుతో సాయి పల్లవి ప్రేమాయణం..




## ఫొటోలు వైరల్

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ హీరోగా ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో టాలీవుడ్ స్టార్ నటి సాయి పల్లవి కథనాయికగా నటిస్తుంది. ప్రేమకథతో తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సునీల్‌పాండే దర్శకత్వం వహించబోతున్నాడు. యశ్‌రాజ్ ఫిలింస్ బ్యానర్‌లో వస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం జపాన్‌లో షూటింగ్ జరుపు కుంటుంది. జపాన్‌లో ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో సపోరో స్నో ఫెస్టివల్ జరుగు తుందన్న విషయం తెలిసిందే. ఈ ఫెస్టి వల్‌ను చూడటానికి ప్రపంచం నలు మూ లల నుండి పర్యాటకులు జపాన్‌కు వస్తుంటారు. అయితే ఈ ఫెస్టివల్‌లోనే సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. అయి తే షూటింగ్‌లో బ్రేక్ వచ్చిన అనంతరం జు నైద్ ఖాన్ సాయి పల్లవి సపోరో స్నో ఫెస్టి వల్‌లో సందడి చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడి యాలో వైరల్‌గా మారాయి. లవ్ స్టోరీ కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న సినిమాను ఈ ఏడాది చివర్లో రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలావుండగా.. సాయి పల్లవి మరోవైపు తెలుగులో నాగచైతన్యతో కలిసి తండేల్ సినిమా చేస్తుంది. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నఈ సినిమా పాన్ ఇండియా రేంజ్ లో తెరకె క్కుతుంది. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్ కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. మరీ ముఖ్యంగా గ్లింప్స్ చివర్లో పల్లెటూరి పదహారాణాల చేసింది.

# అక్షయ్ కుమార్ హీరోగా 'ఆకాశం నీ హద్దురా' హిందీ రీమేక్..

## రిలీజ్ డేట్ ఫిక్స్.!

కోలీవుడ్ హీరో సూర్య, స్టార్ దర్శకురాలు సుధా కొంగర కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆకాశం నీ హద్దురా 2020 నవంబర్ 12న నేరుగా ఓటీటీలోకి విడుదలైన ఈ




చిత్రం సంచలన విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమాను సుధా కొంగరా హిందీలో రీమేక్ చేస్తున్న విషయం తెలిసిందే. సూర్య పాత్రలో బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ నటి స్తుండగా.. 'సాఫీరా' అనే టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపు కుం టుండగా.. మూవీ నుంచి మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా జూలై 12న విడుదల ప్రకటించారు.

# అమ్మో! ఓయ్ సినిమా టైటిల్ వెనుక అంత అర్థముందా?



సిద్దార్థ్, షామిలీ జంటగా నటించిన చిత్రం ఓయ్!. 15 ఏండ్ల కిందట రిలీజైన ఈ సినిమా ఆడియన్స్‌ను తీవ్రంగా నిరాశపరిచింది. పాటలు, స్టోరీ బాగున్నప్పటికీ థియేటర్లలో ఈ సినిమా డిజాస్టర్‌గా మిగిలింది. హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన షామిలీ బొద్దుగా ఉండటం.. క్లైమాక్స్‌లో హీరోయిన్ చనిపోవడం వంటి కారణాల వల్ల ఓయ్ సినిమా బాక్సాఫీస్ దగ్గర బెడిసికొట్టింది. కానీ టీవీల్లో టెలికాస్ట్ అయినప్పుడు మాత్రం ఆడియన్స్ ఈ సినిమాను విపరీతంగా ఆకట్టుకుంది. దీంతో ఇప్పుడు ప్రేమికుల దినోత్సవం నాడు ఓయ్ సినిమాను రీరిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో సినిమా టైటిల్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాన్ని ఓయ్ సినిమా డైరెక్టర్ ఆనంద్ రంగ తాజాగా వివరించారు. ఇది ఇప్పుడు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడు తోంది. మణిరత్నం సినిమాల్లోని హీరోయిన్లు.. హీరోలను ఓయ్ అని పిలుస్తుంటారు. అంతేకాదు.. మన తెలుగువారు కూడా ఈ పదాన్ని కామన్‌గా వాడుతుంటారు. అందుకే తను ఈ సినిమా కథ రాసుకునేటప్పుడు హీరోయిన్ క్యారెక్టర్ సంధ్య.. హీరో క్యారెక్టర్ ఉదయ్‌ను పేరుతో కాకుండా ఓ య్ అని పిలిచేలా డైరెక్టర్ ఆనంద్ రంగ కథ రాసు కున్నాడు. సినిమా మొత్తంలో చాలాసార్లు ఈ పదం మనకు వినిపిస్తుంది. అందుకే ఈ సినిమాకు ఓయ్ అనే టైటిల్ పెట్టారని చాలామంది అనుకున్నారు. కానీ దాని వెనుక ఒక ఆసక్తికరమైన విషయం ఉంది. నిజానికి ఓయ్ సినిమా కథ రాసుకునేటప్పుడు పరుగు అనే టైటిల్ అనుకున్నాడట డైరెక్టర్ ఆనంద్ రంగ. కానీ ఆ టైటిల్‌తో అప్పటికే అల్లు అర్జున్ సినిమా వచ్చేసింది. దీంతో వేరే టైటిల్ పెట్టాలని అనుకున్నాడు. అయితే ఈ సినిమా కథ మొత్తం ఏడాదిలోపు జరుగుతుంది. 2007 జనవరి 1వ తేదీన మొదలై.. 2008 జనవరి 1వ తేదీతో ముగుస్తుంది. అంటే ఏడాదిపాటు సాగే ప్రేమ కథ కావడంతో దాన్ని రిప్రజెంట్ చేసేలా టైటిల్ పెట్టాలని అనుకున్నారు. దీంతో ను షార్ట్ చేసి ఫిక్స్ చేశారు.

# నా ఫస్ట్ సీరియల్‌కే నంది అవార్డు వచ్చింది.. కానీ ఇంకా ఇవ్వలేదు..

## ఏపీ ఎన్నికల వేళ జబర్దస్త్ రోహిణి పోస్టు వైరల్

కమెడియన్ రోహిణి గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సీరియల్ నటిగా ఇండస్ట్రీలోకి వచ్చిన రోహిణి.. జబర్దస్త్ కామెడీ షోతో అందరి ఫేవరేట్‌గా మారింది. ఆ తర్వాత బిగ్‌బాస్ హౌస్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చి మరింత దగ్గరైంది. ఇప్పుడు సినిమాలు, వెబ్ సిరీస్‌లతో ఫుల్ బిజీగా మారిపోయిన రోహిణి.. సోషల్‌మీడియాలో రీసెంట్‌గా చేసిన ఓ పోస్టు ఇప్పుడు వైరల్‌గా మారింది. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఏపీ ప్రభుత్వంపైనే రోహిణి సెటైర్లు వేసిందని తెగ ప్రచారం జరుగుతోంది. 2014 సంవత్సరానికి సంబంధించిన నంది అవార్డులను 2018లో అప్పటి ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఆ సమయంలో కొంచెం ఇష్టం కొంచెం కష్టం సీరియల్‌లో తన నటనకు గానూ రోహిణిని బెస్ట్ టీవీ కమెడియన్ అవార్డు వరించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిలిం టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఓ లెటర్‌ను కూడా రోహిణికి పంపించింది. తొందరలోనే నంది అవార్డుల వేడుక నిర్వహించి అవార్డుతో పాటు పది వేల నగదు బహుమతిని అందజేస్తామని లేఖలో పేర్కొంది. ఈ లెటర్‌నే తాజాగా జబర్దస్త్ రోహిణి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసింది. నా ఫస్ట్



సీరియల్‌కు నంది అవార్డు వచ్చింది. కానీ ఇప్పటివరకు నాకు అది అందలేదు. నా కెరీర్‌లో కొంచెం ఇష్టం కొంచెం కష్టం సీరియల్ ఒక మంచి జ్ఞాపకం. గతంలో నేను సాధించిన దాన్ని కేవలం ఇలా షేర్ చేయాలని అనుకుంటున్నా అని పోస్టు చేసింది. ఈ పోస్టు క్షణాల్లోనే వైరల్‌గా మారింది. చాలామంది నంది అవార్డు వరించినందుకు రోహిణిని ప్రశంసిస్తున్నారు. అయితే.. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రోహిణి ఈ పోస్టు చేయడంతో దీన్ని చాలామంది నెటిజన్లు రాజకీయంగానే చూస్తున్నారు. అప్పుడెప్పుడో అవార్డులు ప్రకటించి ఇవ్వకపోతే.. ఇప్పుడు ఎందుకు పోస్టు చేస్తున్నావ్ అని ప్రశ్నిస్తున్నారు. ఎలక్షన్ టైమ్ కదా అని గుర్తుకువస్తాయి అని మరికొందరు కామెంట్లు పెడుతున్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com